ధ్వంసమైన అలుగును పరిశీలించిన ఇరిగేషన్ డీఈ శ్రీకాంత్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

వర్షాలతో ధ్వంసమైన అలుగును త్వరలోనే మరమ్మతులు చేయించి అందుబాటులోకి తేనున్నామని తూప్రాన్ ఇరిగేషన్ శాఖ డీఈ శ్రీకాంత్ తెలిపారు. మనోహరాబాద్ మండలంలోని జెడ్పి ఛైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్ గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగుడలో వర్షాల కారణంగా ధ్వంసం అయిన గౌతోజిగుడ నుంచి సికింద్లపూర్‌కు మధ్యల రోడ్డు అలుగు మత్తడి ధ్వంసమైంది. కాగా గురువారం ఇరిగేషన్ డీఈ శ్రీకాంత్ పరిశీలించారు. ధ్వంసం అయిన అలుగును త్వరలోనే మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు పంచమి రేణు కుమార్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 22 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

రైతుల ఖాతాల్లో రూ.6 కోట్లు జమ చేసిన ట్రైడెంట్ యజమాన్యం



నవతెలంగాణ-జహీరాబాద్

ట్రైడెంట్ చక్కెర పరిశ్రమ రైతులకు బకాయి ఉన్న రూ.9కోట్లలో గురువారం రూ.6కోట్లను రైతుల ఖాతాల్లో జమచేసినట్టు ట్రైడెంట్ యజమాన్యం సభ్యులు రామ్నాథ్ కోవింద్, ఖీజర్ యాఫెయిలు తెలిపారు. మిగతా మూడు కోట్ల రూపాయలను ఇచ్చిన హామీలోపే రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. గతంలో చెప్పిన విధంగానే నవంబర్ 10వ తేదీ నుండి పరిశ్రమలో చెరకును గానుగాడించడం ప్రారంభిస్తామన్నారు. నూతన యజమాన్యం మాటకు నమ్మిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే కార్మికులందరూ విధుల్లో చేరి క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. స్థానిక రైతుల సంక్షేమం కోరి తాను కూడా రైతు బిడ్డనే కాబట్టి.. పరిశ్రమలో చెరకుగాను గాడించేందుకు అన్ని విధాలా చర్యలు చేపడుతున్నట్టు ఖీజర్ యాఫేయా తెలిపారు. ఈ సంవత్సరం చెరకును గానుగాడించిన అనంతరం వెనువెంటనే పేమెంట్ చెల్లించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రైతులెవరూ కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

మాజీ ఎమ్మెల్యే వాసురెడ్డి మృతి



(ఫైల్)

నవతెలంగాణ-చేగుంట

రామాయంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆర్ఎస్ వాసురెడ్డి గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. పొలంపల్లి గ్రామానికి చెందిన వాసురెడ్డి బీజేపీ తరపున 1984 లో పోటీ చేసి గెలుపొందారు. ఐదు సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసుకున్న వాసురెడ్డి అనంతరం జరిగిన ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయారు. తర్వాతి కాలంలో తెరాసలో చేరి మెదక్ జిల్లా తెలంగాణ రాష్ట్ర సమితి కన్వీనర్ గా చురుకుగా పని చేశారు. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నందు వల్ల రాజకీయాలకు దూరంగా ఉన్నారు. వాసురెడ్డి మృతి విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు, పొలంపల్లి గ్రామస్తులు విషాదంలో మునిగి పోయారు.



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్/మనోహరాబాద్

మహిళా గ్రూపులకు బ్యాంకులు అందజేస్తున్న రుణాలతో వ్యాపారాలు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర సర్పంచుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి సూచించారు. గురువారం మనోహరాబాద్ మూడు రకాల న్యూ ఎంటర్‌ప్రైజెస్ వ్యాపారాలు చైనా బజార్ క్లాత్ జనరల్ స్టోర్ కిరాణం లాంటి నూతన దుకాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళల అభ్యున్నతి కోసం పాటుపడుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లతా వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్ వార్డు సభ్యులు రామ్ రెడ్డి, హుమేరాలైక్ నవీత దశరథ, జయమ్మ బిక్షపతి, ప్యాక్స్ మండల రజక సంఘం అధ్యక్షులు రవికుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రేణుక మహేందర్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు మోహన్ పెంటా గౌడ్, శ్రీనిధి సీసీలు కృష్ణవేణి విజయలక్ష్మి శోభారాణి శ్రీనిధి మేనేజర్ అంజలి అకౌంటెంట్ మంజుల మండల సమైక్య అధ్యక్షురాలు స్వప్న కార్యదర్శి పద్మ కోశాధికారి నిర్మల వాణిలతలు బీఆర్ఎస్ నాయకులు కిష్టారెడ్డి రావెళ్లి కృష్ణ వెంకట్ రెడ్డి రవియాదవ్ మల్లేష్ నర్సింలు సాయిబాబా నితిన్ రెడ్డి వెంకట్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సందీప్ రెడ్డి వెంకట్ రెడ్డి నరేష్ మహేష్ ఐకెపి మహిళలు అనసూయ దేవి దీప అషా వర్కర్లు అంగన్వాడీ మహిళలు గ్రామ పంచాయతీ కార్యదర్శి రూప గౌడ్ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఝరాసంగం

బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మఠం రాచయ్య స్వామి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం అందజేశారు. గోదావరికి మూడు లక్షలు, రమేష్ కు పందొమ్మిది వేలు, శాంతమ్మకు ఏడు వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం టౌన్ అధ్యక్షులు ఎజాజ్ బాబా, జహీరాబాద్ ఆత్మ కమిటీ డైరెక్టర్ సంగమేశ్వర పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యం



నవతెలంగాణ-కొండాపూర్

ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన తలారి స్వప్న గత శుక్రవా రం(15వ తేదీన) ఉదయం 7:00 గంటలకు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయ టికి వెళ్లింది. మరలా తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆమె భర్త శివ కుమార్ కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై కే వినయ్ కుమార్ తెలిపారు. ఏదైనా ఆచూకీ తెలిస్తే 8712656748 ద్వారా ఎస్సైకి సమాచారం ఇవ్వాలన్నారు.



ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన నగరం వాసులు

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నగరం గ్రామానికి చెందిన దళితులు ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నగరం గ్రామపంచాయతీలోని దళితులందరికీ దళిత బంధు పథకం మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీష్ రావుకు ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. అదేవిధంగా నస్కల్ గ్రామ రజక సంఘానికి రూ. 5 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పరిపాటి సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గేమ్సింగ్, ఎంపీటీసీ లతా రవి, ఉప సర్పంచ్ సత్తెవ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



వెంకట్రావ్‌పేట గేటు వద్ద సీసీ కెమెరా ఏర్పాటు

నవతెలంగాణ-కౌడిపల్లి

మండల పరిధిలోని వెంకట్రావ్‌పేట గేటు వద్ద గురువారం సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. వెంకటరావుపేట్ గ్రామానికి చెందిన మామిడి రవికుమార్ తన సొంత డబ్బులతో రూ. 40 వేలతో మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారి 765 డి సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. షాప్ యజమానులు రవికుమార్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని దొంగతనాలకు చెక్ పెట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలిపారు. ప్రధాన గల్లీలలో సీసీ కెమెరాకు దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తునికి ఆలయ డైరెక్టర్ దుర్గయ్య, డైరెక్టర్ రాజు, నాయకులు పాష, నజీర్ బీఆర్ఎస్ నాయకులు రామాంజనేయులు సురేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా 'డబుల్' ఇండ్ల పంపిణీ

- ఆసియాలోనే అతిపెద్ద జన సముదాయంగా కొల్లూరు బెడ్ రూమ్‌లు
- రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- 9 నియోజకవర్గాల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ



నవతెలంగాణ-రామచంద్రాపురం

డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారులను పూర్తి పారదర్శకతతో ఎంపికి చేసి.. పట్టాలు అందజేశామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం జిహెచ్ఎంసీ పరిధిలోని 9 నియోజకవర్గాలు కుత్బుల్లాపూర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, పటాన్‌చెరు, మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గాల పరిధిలో ఇండ్ల పంపిణీ చేశారు. అందులో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరు-2లో 4800 మంది లబ్దిదారులకు ఇండ్ల పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గానికి 500 ఇండ్ల చొప్పున పూర్తి పారదర్శంగా లబ్దిదారులకు ఎంపిక చేసి.. పట్టాలను అందించామన్నారు. ఎవరికి ఏ బ్లాక్‌లో ఇల్లు వచ్చిందనేది కంప్యూటర్ ద్వారా కేటాయింపు జరుగుతుంది తప్పా.. అవకతవకులకు తావు లేదన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్‌లో ఇచ్చే రూ.60 వేలకు కూడా లంచాలు అడిగేవారని.. కానీ తమ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎవరికి ఎటువంటి లంచం, పైరవీలు లేకుండా నేరుగా ఇళ్ళను నిర్మించి పట్టాలను అందిస్తున్నా మన్నారు. ముఖ్యమంత్రి జనాలకు కిట్లు ఇస్తుంటే... కాంగ్రెస్, బీజేపీ తిట్లు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. 60 యేండ్లలో కాంగ్రెస్, టీడీపీ చేయని పనులు 10 ఏళ్ళలో బీఆర్ఎస్ సర్కారు చేసి చూపించిందన్నారు. నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో అన్ని వసతులు కల్పిస్తామని, ఈ ప్రాంతం నుండే కౌన్సిలర్లు మరియు చైర్మన్లు అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇక్కడ ప్రభుత్వ పాఠశాల, బస్తీ దవాఖాన, రేషన్ షాప్ ఏర్పాటు చేస్తాం.

కాగా హైదరాబాద్‌లో లక్ష ఇండ్లు ఇవ్వనుండగా.. 150 ఎకరాల్లో 16700 ఇండ్లను కొల్లూరులో ఇస్తున్నామని మంత్రి తెలిపారు. సుప్రీం కోర్టులో పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్ట్‌పై వేసిన కేసులో ఆంధ్రప్రదేశ్ ఓడిందని.. తెలంగాణ ప్రభుత్వం గెలిచిందన్నారు. ఆలస్యమైనా న్యాయం గెలిచింది, ధర్మం గెలిచిందన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకంపై అక్రమంగా ఏపీ వేసిన కేసు కొట్టుకుపోయిందన్నారు. తెలంగాణ ప్రజలు, తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. 90 టీఎంసీల కృష్ణా నదీ జలాల్లో మనకు వాటా దక్కనుందన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకానికి అనుమతి తెచ్చుకుంటాం. కృష్ణా నది జలాలను బాజప్తా ఎత్తిపోసుకొని పాలమూరు రిజర్వాయర్లు నింపుకుంటామన్నారు. దొంగ డిక్లరేషన్ చేసిన వారికి బుద్ధి చెప్పేలా మూడో సారి కేసీఆర్‌ను సీఎం చేయాలని లబ్ధిదారులను మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మహిపాల్ రెడ్డి, గాంధీ, నాగేందర్, గోపీనాథ్, ప్రకాష్ గౌడ్ ఆర్థిక మండలి చైర్మెన్ భూపాల్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ మంజుల, జిల్లా కలెక్టర్ శరత్, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, మెట్టు కుమార్, తెల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

> **రజినీకి అర్థమైంది.. గజినీలకు అర్థం కాలేదా?**
>
> 'రజినీకాంత్ హైదరాబాద్‌కు వచ్చి... అమెరికాలో ఉన్నానా అని అన్నారు. రజినికి అర్థమైన అభివృద్ధి.. ఇక్కడున్న కాంగ్రెస్, బీజేపీ గజినీలకు అర్థమైత లేదా?అని మంత్రి ప్రశ్నించారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని కేవలం పదేండ్లలో బీఆర్ఎస్ చేసి చూయించింది. కాబట్టి మరోమారు సీఎం కేసీఆర్‌కే ప్రజలు అండగా ఉంటారన్నారు.



బీడక్కన్నేలో ఎస్సీ కార్పొరేషన్ పీడీ సమీక్షా సమావేశం

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని బిడకన్నే గ్రామంలో సంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ పిడి, జువాలజిస్ట్ ఉమ్మడి మెదక్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ అధికారి పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేషన్ కింద దాదాపు కోటి రూపాయలకు పైగా బడ్జెట్‌తో గ్రామానికి 52 యూనిట్ల బోరుబావులు మంజూరు జరిగిందన్నారు. మంజూరైన వాటికి విద్యుత్తు, డ్రిప్, సౌకర్యాలు ఉచితంగా కల్పిస్తామన్నారు. గ్రామంలో ఇంకా దాదాపు 110 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు కావాల్సి ఉందన్నారు. త్వరలో ఈ రెండు కార్యక్రమాలను రాష్ట్ర ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశరావు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు సమాచారం. కార్యక్రమంలో ఎంపీపీ దేవిదాస్, గ్రామస్తులు సంజీవ్, చంద్రన్న, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దిగొచ్చేదాక సమ్మె విరమించబోం..







నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

సిద్దిపేటలో 11వ రోజు జరిగిన అంగన్వాడీల సమ్మెకు సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి గురువారం మద్దతు ప్రకటిస్తూ మాట్లాడారు. అంగన్వాడీతో ప్రభుత్వం వారి శాఖ పనులే కాకుండా.. ఇతర పనులు చేయిస్తున్నదని.. ఎన్నికల విధులతో పాటు, ప్రభుత్వ కార్యక్రమాలన్నీ చేయిస్తూ కనీస వేతనం అమలు చేయకపోవడం అన్యామన్నారు. అంగన్వాడీలపై అధికారుల వేధింపులు వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. పేద ప్రజలతోపాటు, ఇతర ప్రభుత్వ సేవలు అందిస్తున్న అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని, ఇ ఎస్ ఐ,పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని గ్రాట్యూవిటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎమ్మెల్యేలకు, మంత్రులకు, ముఖ్యమంత్రికి ఏ రాష్ట్రంలో లేని వేతనాలు పెంచుకుని.. అంగన్వాడీలకు మాత్రం బాగా పెంచామని అబద్దాలు చెప్పడం సరికాదన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన బెనిఫిట్స్ తెలంగాణలో రాష్ట్రంలో ఇవ్వడం లేదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు, హెల్పర్లకు ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు అంగన్వాడీలు కోరుతున్న న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాల స్వామి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి మడిమడకల పద్మ, ఎడ్ల లక్ష్మీకళావతి,అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకరూరల్ : మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట గురువారం మోకాళ్ల పై కూర్చొని వినూత్న రీతిలో అంగన్వాడీ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి పద్మ మాట్లాడుతూ.. న్యాయమైన డిమాండ్లు పరిష్కరిం చాలని సమ్మె చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. కనీస వేతనాలు అమలు చేయకుండా అంగన్వాడి ఉద్యోగులతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తున్నదని మండిపడ్డారు. కనీస వేతనం రూ. 26 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ ఆయాకు ఐదు లక్షలు టీచర్లకు 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగరాణి ,విజయ ,పద్మ, సుమతి, బాబాయ్, లక్ష్మీ, రమ, మంజుల ,నసీమ ,పుష్ప, తదితరులున్నారు.

దౌల్తాబాద్ : మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగులు 11వ రోజు తమ సమస్యలు ఈ ప్రభుత్వానికి కనపడడం లేదు.. వినిపించడం లేదని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ అనుబంధ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. వారందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. వాటితో పాటు తమ న్యాయమైన డిమాండ్‌లన్నింటినీ నెరవేర్చాలన్నారు. లేనియెడల తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేసి హక్కులు సాధించుకునే వరకు సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఫామ్ హౌస్, సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు మంజుల, సువర్ణ, శ్యామల, కల్యాణి, ఉమర్ సుల్తానా, ఇంద్ర, ప్రతిభ ,లక్ష్మి, భవాని, భారతీ, నవనీత, రాధిక, అనిత తదితరులు పాల్గొన్నారు.

> ప్రభుత్వం మొండి వైఖరి వీడి.. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదని అంగన్వా డీలు స్పష్టం చేస్తున్నారు. ఎన్ని నిర్బంధాలు చేసినా.. సెంట ర్ల తాళాలు పగులగొడుతూ భయభ్రాంతులకు గురి చేసినా సమ్మెను మాత్రం ఆపబోమన్నారు. ప్రభుత్వం దిగొచ్చి తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు.

సిద్దిపేట పోలీసుల పనితీరు అమోఘం

- రాజన్న సిరిసిల్ల జోన్ డీఐజీ రమేష్ నాయుడు



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

శాంతి భద్రతల విషయంలో సిద్దిపేట పోలీసులు అమోఘంగా పనిచేస్తున్నారని రాజన్న సిరిసిల్ల జోన్ డీఐజీ కె.రమేష్ నాయుడు అభినందించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సిద్దిపేట సీపీ ఆఫీస్‌ను గురువారం సందర్శించి, జిల్లాలో నమోదవుతున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏఆర్ పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి ఎస్కార్ట్, గార్డ్స్, విఐపి బందోబస్తు, తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. అంకితభావంతో విధులు నిర్వహించాలని, సమిష్టిగా విధులు నిర్వహించినప్పుడు ఏదైనా సాధించవచ్చని, సీపీ ఆఫీస్‌లో 5ఎస్ ఇంప్లిమెంటేషన్ అద్భుతంగా ఉందని అభినందించారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ డివిజన్స్‌తో పాటు జిల్లాలో ఉన్న సర్కిల్స్, పోలీస్ స్టేషన్‌ల వివరాలు, శాసనసభ్యుల నియోజకవర్గాల పరిధి, జిల్లా భౌగోళిక పరిధిని సీపీ ఎన్.శ్వేత డిఐజికి వివరించారు. అనంతరం ఏసీపీ ఆఫీసును సందర్శించి రికార్డ్స్‌ను, సిడి ఫైల్స్‌ను తనిఖీ చేశారు. ఆఫీస్ చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించి అద్భుతంగా, ఆహ్లాదకరంగా ఉందని సిద్దిపేట ఏసీపీ సురేందర్ రెడ్డిని, సిబ్బందిని అభినందించారు. అక్కడినుండి సిద్దిపేట రూరల్ సర్కిల్ ఆఫీస్‌ను, సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సీఐ చేరాలు, ట్రాఫిక్ ఏసీపీ ప్రసన్న కుమార్, ట్రాఫిక్ సిఐ రామకృష్ణలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు అందె శ్రీనివాసరావు, ఎస్ మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామ్ చంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు సురేందర్ రెడ్డి, చంద్రశేఖర్, ఎస్బి ఇన్‌స్పెక్టర్ రఘుపతి రెడ్డి, సీసీఆర్బి ఇన్‌స్పెక్టర్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు



నవతెలంగాణ-జహీరాబాద్

నూతనంగా ఎన్నికైన జహీరాబాద్ తాలూకా ముదిరాజ్ మహాసభ సంఘం కార్యవర్గం గురువారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావును, రాష్ట్ర బేవరేజ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ దేవి ప్రసాద్‌ను, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా వారిని ఎమ్మెల్యే సన్మానించారు. జహీరాబాద్ తాలూకా ముదిరాజ్ మహాసభ సంఘం నూతన అధ్యకుడిగా నాయకిని మధు సుధాకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా రాములు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా మాద్రి లక్ష్మణ్, జహీరాబాద్ మండల అధ్యక్షుడిగా గీరబోని రవి ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా సంగమేష్ బుచ్చినెల్లి, కోహీర్ మండలాధ్యక్షుడిగా పెద్దతోట రమేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా బోయిని శంకర్, ప్రధాన కార్యదర్శి పిలిపురం గోపాల్, తాలూకా కార్యవర్గ సభ్యులుగా దిడిగి రాము, చెంగల్ గోపాల్, పాండు, జహీరాబాద్ తాలూకా భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడిగా సత్యం ముదిరాజ్, ముదిరాజ్ సహోదరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహిఉద్దీన్, కోహీర్ మండలాధ్యక్షులు నర్సింలు యాదవ్, మొగుడంపల్లి మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డీ, మాజీ మున్సిపల్ చైర్మెన్ తంజీమ్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డీ, నాయకులు పురుషోత్తంరెడ్డి, రంగ అరుణ్ కుమార్, ఎజాజ్ బాబా, హంజా తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ రైతులకు అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని బచురాజ్‌పల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సతీష్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేయటకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఎకరాకు 57 ఆయిల్ ఫామ్ మొక్కలు సబ్సిడీ ద్వారా ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా సబ్సిడీ ద్వారా డ్రిప్ ఇరిగేషన్ సంవత్సరానికి అంతర పంటల సాగు నిర్వహణకు రూ.4200 చొప్పున ఇవ్వడం జరుగుతుందని సూచించారు. నాలుగు సంవత్సరాలకు ఈ మొక్కలు కాతకోస్తాయని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలలో ఇతర అంతర పంటలు గా వేరుశనగ, పత్తి, మొక్కజొన్న, కూరగాయలు తదితర పంటలు వేసుకోవచ్చని సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేసి రైతులు అధిక లాభం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ కావేరి, సర్పంచ్, ఉపసర్పంచ్, రైతు బంధు సమన్వయకర్త సిహెచ్. రాజు, రైతులు మల్లేశం, ఆంజనేయులు, భాస్కర్, యాదయ్య, రాజు, సత్తయ్య బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన కళా ఉత్సవ్

- విభిన్న సంస్కృతుల సమ్మేళనం భారతదేశం
- సీఎం కార్యాలయ ఓఎస్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్



నవతెలంగాణ-వర్గల్

దేశ సమైక్యత, సమగ్రతలకు నిలయంగా నిలుస్తున్న భారతదేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనమని సీఎం కార్యాలయ ఓఎస్డి, ప్రముఖ గేయ రచయిత, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో క్లస్టర్ లెవెల్ కళా ఉత్సవ్ సంబరాన్ని గురువారం ఆయన ప్రారంభించి ప్రసంగించారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రపంచ దేశాలలో అత్యంత గౌరవం లభిస్తున్నదన్నారు. అలాగే కళ ప్రతి అంశంపై ఘాడమైన ముద్ర వేస్తుందని, అద్భుతంగా సన్మోహపరుస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా భావోద్వేగశక్తి, సంభావిత ఆలోచనలను వ్యక్తీకరించే సృజనాత్మకత, ఊహాత్మక ప్రతిభను వెలికి తీసేదే కళ అని స్పష్టం చేశారు. ఆయితే మనలో దాగిఉన్న కళాత్మకతను వివిధ రూపాలలో బహిర్గత పరుస్తున్న విద్యార్థులు భవిష్యత్తులో చక్కటి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అంతే కాకుండా దేశంపై ప్రేమ, అభిమానం కలిగి ఉంటూ కుల మతాల కతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. ఎన్నో ప్రముఖ ప్రదేశాలు, పుణ్యక్షేత్రాలు, చారిత్రాత్మక ప్రాంతాలకు నిలయమైన దేశం ఎంతో విశిష్టత, గొప్పదనాన్ని కలిగి ఉన్నదన్నారు. ఆయన తన పాటలతో విద్యార్థులను ఒక వైపు ఆలోచింపజేస్తూ, మరొకవైపు ఉత్తేజపరిచారు. అనంతరం తెలంగాణ ప్రాంతానికి చెందిన 9 నవోదయ విద్యాలయాల విద్యార్థులు ప్రదర్శించిన కళ ప్రతిభ, నైపుణ్యాన్ని తిలకించి వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమాల్లో నవోదయ విద్యాలయ సమితి అసిస్టెంట్ కమిషనర్ అభిజిత్ బెహరా, ప్రిన్సిపాల్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అసైన్మెంట్ భూమి ఉన్న రైతులకు క్రాప్‌లోన్లు వెంటనే ఇవ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అసైన్మెంట్ భూమి ఉన్న రైతులకు క్రాప్‌లోన్లు వెంటనే ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లీడ్ బ్యాంకు ఆఫీసు ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా జయరాజు హాజరై మాట్లాడారు. జిల్లాలో అసైన్మెంట్ పట్టాపొంది వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు క్రాప్‌లోన్లు అందడం లేదన్నారు. బ్యాంక్ అధికారులు సవాలక్ష కారణాలు చెప్పి అప్పులు ఇవ్వడం లేదన్నారు. దీనితో రైతాంగం ప్రయివేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గరికి వెళ్లి అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టా భూమి ఉన్న రైతులకు పాస్‌పుస్తకం తనకపెట్టుకొని రుణాలు ఇస్తున్నారని.. కో-ఆపరేటివ్ బ్యాంకులు అయితే ఏకంగా మార్టిగేజ్ రిజిస్ట్రేషన్ చేసుకుని రుణాలు ఇస్తున్నాయన్నారు. దీంతో రైతులు భూమిపై హక్కు కోల్పోతున్నారన్నారు. ఒకపక్క బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని.. ఇంకో పక్క ఉన్న అర ఎకరం భూమి అమ్ముకునే పరిస్థితి ఏర్పడింద న్నారు. కాబట్టి వెంటనే ప్రభుత్వం ధరణిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లాలో ఉన్న బ్యాంక్ అధికారులందరినీ పిలిచి మీటింగ్ ఏర్పాటు చేసి తప్పనిసరిగా అసైన్మెంట్ ఉన్న భూమి రైతులకు క్రాప్‌లోన్లు స్కేల్ ఆపు ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం లీడ్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ రఘు కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి యాదవ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. రాజయ్య ,జిల్లా నాయకులు శ్రీనివాస్, అశోక్, నర్సారెడ్డి, ల్యాఖత్ అలీ, సందీప్ రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంచాయతీ ఆపరేటర్ల సమ్మె నోటీసు అందజేత



నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలాభివృద్ధి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు సంగారెడ్డి జిల్లా ఏఓకు సమ్మె నోటీస్ అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు తక్కువ వేతనాలు ఇస్తూ.. ఎక్కువ పనులు చేయిస్తున్నారన్నారు. పనికి తగిన వేతనాన్ని అందజేసి ఈఎస్ఐ, పిఎఫ్ టీఏ, డీఏలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఈ పంచాయతీ కంప్యూటర్ల సంఘం అధ్యక్షులు సాయిబాబా, జిల్లాలోని ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడికి కాట శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని ఎన్ఆర్ఐ ఆనంద్‌నగర్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం బీరంగూడ శివాలయం ఎక్స్ రోడ్, ఆర్ఆర్ హెూమ్స్, రాయల్ హెూమ్స్ కాలనీల్లో వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, కౌన్సిలర్ మున్నా, ట్రెజరర్ సుధాకర్, జనరల్ సెక్రెటరీలు రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, నాయకులు రవీందర్, ఈశ్వర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, విజయ్, భిక్షపతి, సతీష్, శ్రీనివాస్, మల్లేష్, లక్ష్మీకాంత్, సురేష్, క్రిష్ణ పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్ పత్రాల పంపిణీ

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణంలోని 8వ వార్డు నారాయణరెడ్డి కాలనీలో ఉచిత డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్ పత్రాలను టీఎస్ హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ గురువారం పంపిణీ చేశారు. కాగా వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ అధ్వర్యంలో ఆయనకు ఘనస్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఉచిత డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్ పంపిణీ అనంతరం వార్డు ముఖ్య నేతలతో చింతా ప్రభాకర్ సమావేశం అయ్యారు. కాగా పలువురు వార్డు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు చింతా ప్రభాకర్ సానుకూలంగా స్పందించి.. పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరగా.. తప్పకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వార్డు తరుపున పూర్తి మద్దతు ఉంటుందని భారీ మెజారిటీ తెస్తామని వార్డు సభ్యులు చింతా ప్రభాకర్‌కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్, వార్డు సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.



తెలంగాణ సాధనకు జీవితాంతం పోరాడిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ సాధన కోసం, బలహీన వర్గాల కోసం తన జీవితాంతం పోరాడిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింత ప్రభాకర్ కొనియాడారు. గురువారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఎఫ్ఆర్ఎస్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త పల్లి శ్రీకాంత్, దిడ్డి విజయలక్ష్మి విఠల్ , వీణ శ్రీనివాస్, సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, కౌన్సిలర్ లు రామప్ప, అశ్విన్, మల్లేశం, డా.హరికిషన్, విజయ లక్ష్మి, లక్ష్మి పద్మశాలి సంఘం నేతలు, కొండా లక్ష్మణ్ బాపూజీ అగ్రికల్చర్ యూనివర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన భూమయ్య కుమారుడు శేఖర్‌కు ఆసుపత్రి ఖర్చు నిమిత్తం మంజూరైన రూ.60,000 సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నారాయణఖేడ్ మండల ఉపాధ్యక్షులు జుర్రు నరసింహులు యాదవ్, కొయ్యల రాజు, పండరి ఉన్నారు.



ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయ నిధి

నవతెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్నవారికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతున్నదని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. న్యాల్కల్ మండలం గంగ్వార్ గ్రామానికి చెందిన ఎన్.శామప్పకు చికిత్స నిమిత్తం మంజూరైన రూ.2,50,000 విలువ గల సీఎం సహాయ నిధి చెక్కును గురువారం జహీరాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారుడి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాణిక్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఎన్‌పీఎస్ రద్దు చేయాలి

నవతెలంగాణ-కంది

ఎన్‌జేసీఏ/జేఎఫ్ఆర్ ఓపీఎస్ పిలుపుమేరకు ప్రతీనెలా 21న ఎన్‌పీఎస్ రద్దు చేయాలని.. ఓల్డ్ పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలని నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్ ఫౌండ్రి గేట్ వద్ద గురువారం మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్ అన్ని యూనియన్ల, అసోసియేషన్‌ల అధ్యక్ష, కార్యదర్శులు, డబ్ల్యూసీ, జెసి ఎం, జెసిఎం నాయకులు అజయ్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన వితరణలో పాల్గొన్న వరప్రసాద్ రెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో గల లక్ష్మీనగర్‌లో కొలువుదీరిన బొజ్జ గణపతిని బీఆర్‌టీయూ నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి గురువారం దర్శించుకుని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి నైవేద్యాలను సమర్పించిన అనంతరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చేలా ఆ భగవంతుడిని కోరుకున్నట్టు తెలిపారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వి.వరప్రసాద్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బప్పి, సతీష్, సురేష్, సంతోష్, మహేష్, సాయి, భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌ను సందర్శించిన టీపీటీఫ్ మండల నాయకులు

నవతెలంగాణ-మునిపల్లి



సమస్యల సేకరణలో భాగంగా గురువారం భోజన విరామ సమయంలో టీపీటీఫ్ మునిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్‌ను సందర్శించారు. అందులో భాగంగా అక్కడి ఉపాధ్యాయుల సమస్యలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ ఎండీ .ఖంరోద్దీన్ మాట్లాడుతూ.. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, ప్రతినెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న టీపీటీఫ్ కు అందరు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సంతోష్, మండల అధ్యక్షులు నీలి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ పాల్గొన్నారు.

అంగన్వాడీల పై దాడులు ఆపాలి

రహదారిపై రాస్తారోకోలు.. కండ్లకు గంతలు కట్టుకుని, రోడ్లు ఊడుస్తూ నిరసనలు

సమస్యల పరిష్కారానికి గత 11 రోజులుగా అంగన్వా డీలు నిరవధిక సమ్మె చేస్తున్నారు. రోజుకో తీరు నిరసనతో ప్రభుత్వానికి తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. అందులో భాగంగా బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విజయ వంతంగా కలెక్టరేట్‌లను ముట్టడించారు. గురువా రం కండ్లకు గంతలు కట్టుకుని, రోడ్లు ఊడుస్తూ, రహదారులపై రాస్తారోకోలు చేపట్టారు. కాగా ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టినా.. సమ్మెను విరమించబోమని స్పష్టం చేస్తున్నారు.

నవతెలంగాణ-రామచంద్రాపురం, అమీన్‌పూర్

అంగన్వాడీలపై ప్రభుత్వం నిర్బంధాలను వెంటనే ఆపాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. రామచంద్రాపురంలోని అంగన్వాడీలతో కలిసి గురువారం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టి.. ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అలాగే అమీన్‌పూర్‌లో చేపట్టిన సమ్మె సెంటర్‌ను ఐద్వా నాయకులతో కలిసి సందర్శించారు. కండ్లకు గంతలు కట్టుకుని నిరసన చేపటారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సునీత మాటాడుతూ.. అంగన్వాడీలు గత 11 రోజులుగా సామరస్యంగా సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకో కుండా నిర్బంధానికి పాల్పడడం, అరెస్టులు, లాఠీ దెబ్బలు కొట్టడం అమానుషమన్నారు. అంగ న్వాడి సెంటర్లో ఇతరులతో తాళాలు పగలగొట్టించి బెదిరిం పులకు దిగడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం పరిష్కా రం చేయకపోతే అంగన్వాడీలకు ప్రజా సంఘాల ఆధ్వర్య ంలో మద్దతు తెలుపుతూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ మాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో రామ చంద్రాపురంలో సీఐటీయూ నాయకులు జార్జి, రామకృష్ణ అంగన్వాడీ టీచర్లు కల్పన, క్షమాదేవి, అమీన్‌పూర్‌లో మహిళా సంఘం నాయ కులు లలిత, పద్మావతి, లావణ్య, సీఐటీయూ నాయకులు జార్జ్, వీరస్వామి, శ్రీనివాస్, నరసింహారెడ్డి, అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మండల ఆఫీస్ వద్ద అంగన్వాడీలు సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం వినూత్నంగా నిరసన చేపట్టారు. రోడ్లు ఊడుస్తూ ప్రభుత్వానికి తమ గోడను వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ మాట్లాడుతూ.. గత 11 రోజుల నుండి సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయని ఆశించిన కార్మిక వర్గానికి నిరాశే ఎదురయిందన్నారు. పని ఒత్తిళ్లు, అధికారుల వేధింపులు, సమయానికి రావాల్సిన సరుకులు రాకపోవడం లాంటి అనేక ఇబ్బందులు పెరిగిపోతున్నాయన్నారు. రెగ్యులరైజేషన్, కనీస వేతనం, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ అంగన్వాడీల రిటర్మెంట్ వయసు బతికున్నప్పుడు కావాల్సిన వాటిని విడిచి దహన సంస్కారాలకు టీచర్లకు రూ.20000, ఆయాలకు రూ.10,000గా నిర్ణయించడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అలవాడ యూనియన్ నాయకురాలు లక్ష్మి, అనిత, సుజాత, రుక్మిణి, విజయ, భూలక్ష్మి, సంతోషా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : అంగన్వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని.. అంగన్వాడి సెంటర్ తాళాలు పగలగొట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్‌కుమార్ అన్నారు. వెంటనే ఈ పద్ధతులను మానుకోవాలని హితవు పలికారు. అంగన్వాడీ ఉద్యోగులందరూ సమ్మెలో ఉంటే.. దొంగల్లాగా సెంటర్ తాళాలను పగలగొట్టడం సిగ్గుచేటన్నారు. అంగన్వాడీ సెంటర్ తాళాలు పగలగొట్టిన వారిపైన పోలీస్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం అడిగితే.. ఉద్యోగాల నుంచి తీసేస్తాం అని బెదిరించడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. అంగన్వాడి ఉద్యోగులను చర్చలకు ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సంగీత, లక్ష్మి, ఇందిరా, విజయలక్ష్మి, మహేశ్వరి, ప్రియాంక, సంగీత, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

జహీరాబాద్ : అంగన్వాడీలకు కనీసం వేతనం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ మొగుడంపల్లి మండలాధ్యక్షులు మహమ్మద్ మక్సూద్ అన్నారు. మొగుడంపల్లి తహసీల్దార్ ఆఫీస్ ఎదుట చేపట్టిన అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మొగుడంపల్లి మండల ఆధ్వర్యంలో గురువారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు గుండా రెడ్డి, కోఆప్షన్ నెంబర్ అర్షద్ పటేల్ హర్ష ద్ జామ పటేల్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోబిన్, మొగుడంపల్లి మండల ఉపాధ్యక్షులు విటల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అంగన్వాడీలు గురువారం నిరసన చేపట్టారు. గొడుగులు పట్టుకుని సమ్మెలో పాల్గొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని.. లేని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.













మతాలు వేరైనా మనమందరం భారతీయులం

- ఒకరి మత సాంప్రదాయాలను ఒకరు గౌరవించుకోవాలి
- అదనపు ఎస్పీ అశోక్

నవతెలంగాణ-సంగారెడ్డి



మతాలు వేరైనా మనమందరం భారతీయులం అని, ఒకరి మత సాంప్రదాయాలను ఒకరు గౌరవించుకోవాలని అదనపు ఎస్పీ పి. అశోక్ అన్నారు. ఎస్పీ రమణ కుమార్ ఆదేశానుసారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ముస్లిం మత పెద్దలతో గురువారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. ఈనెల 18న గణేష్ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయని.. నిమర్జనాలు 28న ఉన్నదన్నారు. అదేరోజు(28న) మిలాద్-ఉన్-నబీ పండగ ఉండడంతో.. ఆ ర్యాలీలను అక్టోబర్ నెల 1వ తేదీకి మార్చాలని ముస్లిం మత పెద్దలను కోరారు. గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ పండగల దృష్ట్యా ఎలాంటి అల్లర్లు, మత విద్వేషాలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని, అందుకు ఇరు మతస్తులు పోలీసు వారికి సహకరించాలన్నారు. అందుకు సమ్మతించిన ముస్లిం మత పెద్దలు మిలాద్-ఉన్-నబీ ర్యాలీలను అక్టోబర్1వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. సంగారెడ్డి జిల్లా ప్రజల శాంతి, భద్రతల దృష్ట్యా జిల్లా పోలీసుల సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని, అత్యవసర సమయాల్లో డయల్ 100 కు ఫోన్ చేయాలని అదనపు ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డీఎస్పీ జె.రమేష్ కుమార్, సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, యస్.బి. ఇన్‌స్పెక్టర్ శివలింగం, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్.అనిల్ కుమార్‌కి గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. అధికారంలోకి రాకముందు కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేస్తామని చెప్పిన బీఆర్ఎస్.. అధికారంలోకి రాగానే ఆ హామీని మరిచిపోవడం దారుణమన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని, కాంట్రాక్టర్లు లేని వ్యవస్థను ఏర్పాటు చేస్తావని చెప్పి.. అమలు చేయట్లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి.. ఇచ్చిన హామీ ప్రకారం అందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. రెగ్యులరైజేషన్ పై కూడా నిర్దిష్ట ఉత్తర్వులు ఇవ్వాలని.. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, 62 ఏండ్ల వరకు కొనసాగింపు, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా లీవులు, సౌకర్యాలు అమలు చేయాలన్నారు. హాస్పిటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. లేని పక్షంలో ఈ ప్రభుత్వం పైన పెద్ద పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షుడు రాజు, కార్యదర్శి వినోద్ కుమార్, కోశాధికారి ఇమ్రాన్, నాయకులు రాము, విక్రమ్, విజయ్ కుమార్ ,రాజు, నవాజ్, షరీఫ్, కవిరాం తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

పటాన్‌చెరు నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు కాకుండా.. రాజకీయ నాయకుల అండ దండలు ఉన్న వారికే ఇస్తున్నారని సీపీఐ(ఎం) పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి నరసింహారెడ్డి విమర్శించారు. ఈ మేరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం అమీన్‌పూర్ మండల కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ బాలరాజుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వేలమంది ఇల్లు లేని పేదలు ఉన్నారన్నారు. కాంట్రాక్టు కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్లు, మట్టి పనివాళ్ళు, భవన నిర్మాణ కార్మికులు, కార్పెంటర్లు, పెయింటర్లు, ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్లు, వివిధ షాపుల్లో పనిచేస్తున్న మహిళలు, ఇంటి పని వాళ్లు ఇలా అనేకమంది ఏండ్లనుంచి ఇంటి కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి నిజమైన అర్హులకు కాకుండా.. రాజకీయ నాయకుల అండదండలు, ప్రజాప్రతిని ధుల చెప్పిన వారికి ఇల్లు కేటాయిస్తున్నారన్నారు. నిజమైన అర్హులైన పేదలకు ముందుగా ఇవ్వాలని లేదంటే నిజమైన అర్హులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జార్జ్, వీరస్వామి, మహిళా సంఘం నాయకురాలు సునీత, లలిత, పద్మావతి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి కలెక్టరేట్ ముట్టడిని దిగ్విజయం చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

ఎస్సీ వర్గీకరణ కోసం నేడు(శుక్రవారం) నిర్వహించ తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఎమ్మెస్పీ జిల్లా కన్వీనర్ అబ్రహం మాదిగ పిలుపునిచ్చారు. జహీరాబాద్‌లోని స్థానిక తహసీల్దార్ ఆఫీసు వద్ద 8వ రోజు రిలే నిరాహార దీక్షను బాపన్‌పల్లి రవికుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్రహాం మాదిగ మాట్లాడుతూ.. సామాజిక న్యాయమని చెప్పి అనేకమార్లు వేదికల మీద మాట్లాడిన ప్రతిపక్షాలు.. అవకాశం వచ్చినప్పుడు మాత్రం మౌనం వహించడం మాదిగ ఉపకులాలకు ద్రోహం చేసినట్టే అని అన్నరు. ప్రధానంగా బీజేపీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని.. కాలయాపన చేస్తే తమ సత్తా ఏమిటో కేంద్ర ప్రభుత్వం చూపిస్తామన్నారు. అలాగే ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు తమ మౌనాన్ని వీడి కేంద్ర ప్రభుత్వంపై ప్రస్తుత ప్రత్యేక పార్లమెంటు సమావేశంలోనే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టేలా ఒత్తిడి తీసుకురావాలన్నారు. లేని పక్షంలో రాష్ట్రంలో జరిగే పరిణామాలకు భాద్యత వహించాలన్నారు. కాగా ఈ దీక్షలను రాజు, సురేష్,రాజులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జైరాజ్ ఎమ్మెస్పీ జహీరాబాద్ కన్వీనర్, ఎమ్మెస్పీ నాయకులు పద్మారావు, సుకుమార్, నర్సింములు, రాజు, నర్సింములు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి లడ్డును సొంతం చేసుకున్న శుక్లవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-జహీరాబాద్



కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి తమ గ్రామంలో జరిగిన వినాయకుడి లడ్డూ వేలంలో రూ.1.51లక్షల పైచిలుకు పాడి.. లడ్డును సొంతం చేసుకు న్నారు. బుధవారం రాత్రి జరిగిన ఈ వేలం పాటలో ఆయన పాల్గొని.. లడ్డూను కైవసం చేసుకున్నారు. కాగా ప్రతీ సంవత్సరం గ్రామంలో వినాయకుడి విగ్రహ ప్రతిష్టాపనతో పాటు ఉత్సవాలు విజయవంతంగా కొనసాగే విధంగా ఈ లడ్డు వేలంలో వచ్చిన డబ్బులను వినియోగిస్తారు. కనుక తమ గ్రామానికి చెందిన లడ్డూను తామే కొనాలన్న లక్ష్యంతో పోటీపడి కొన్నట్టు శుక్లవర్ధన్ తెలిపారు. లడ్డు ప్రసాదాన్ని గ్రామంలో మొత్తం వితరణ చేస్తామన్నారు. లడ్డు కొనుగోలు చేయడం ఆనందంగా ఉన్నదన్నారు.

గుంతల రోడ్లతో ఇక్కట్లు..

నవతెలంగాణ-వట్‌పల్లి



రోడ్లపై ఏర్పడ్డ గుంతలతో మండల ప్రజలకు ఇక్కట్లు తప్పట్లేదు. అడుక్కో గుంత ఏర్పడడంతో.. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని వట్పల్లి శివారులో మూతబడిన పెట్రోల్ పంపు సమీపంలో రోడ్డుమీద ఏర్పడిన గుంతల్లో గురువారం భారీ లోడుతో వెళ్తున్న లారీ ఇరుక్కుని బయటికి రాలేని దుస్థితి నెలకొన్నది. బీర్కూర్ నుంచి నిజాంపేట, అల్లాదుర్గం, రాయిపల్లి మీదుగా జహీరాబాద్ బీదర్ కర్ణాటకకు పెద్ద పెద్ద లారీలలో పరిమితికి మించి ఇసుకను తరలిస్తున్నారు. దీంతో రోడ్డు పూర్తిగా దెబ్బతిని పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఏండ్ల నుంచి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చినుకు పడిందంటే చాలు రోడ్లన్నీ చిత్తడిగా మారి.. ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.



ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో గల శ్రీసాయి విద్యానికేతన్ స్కూల్‌లోని వినాయక మండపంలో వినాయకుడి విగ్రహానికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు. స్కూల్ వ్యవస్థాపకులు ఉమా మహేశ్వరరావు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మహేందర్‌రెడ్డి, ఏసు, విద్యార్థులు పాల్గొన్నారు.



24 యూనిట్ల గొర్రెలు పంపిణీ

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని కానుకుంట తదితర గ్రామాల్లో మొత్తం 24 యూనిట్ల గొర్రెలను ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా గురువారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిణి డాక్టర్ అరుణ, మహమ్మద్ హుస్సేన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

జర్నలిస్టుపై దాడి చేసిన ఎంపీపీని అరెస్టు చేయాలి



నవతెలంగాణ-జోగిపేట

అల్లాదుర్గం సాక్షి జర్నలిస్ట్ వీరెందర్‌పై దాడి చేసిన ఎంపీపీ అనిల్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని అందోల్ నియోజకవర్గ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ ఆంటోనీకి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల రాంబాబు మాట్లాడుతూ.. జర్నలిస్టులపై దాడులు చేయడం పత్రికా స్వేచ్చను హరించడమేనన్నారు. జర్నలిస్టులకు రక్షణగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దాడులు జరగకుండా కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాజుల పవన్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు హెచ్. ప్రదీప్ గౌడ్, సంఘం నాయకులు భగత్, జి.సంతోష్, చంద్రశేఖర్, శ్రీనివాస్, నర్సింలు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపల్ పరిధిలోని వినాయకనగర్‌కి చెందిన గణేష్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు అనాథ కావడంతో బీజేపీ బొల్లారం మున్సిపాల్టీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నీ తానై, దగ్గరుండి తన సొంత నిధులతో అనాథ శవానికి గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులాలకు, మతాలకు అతీతంగా, సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఘనంగా లీడ్ కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో గురువారం స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల అధినేత ఈ.సోలో మోన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఈ.జయబాల రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ కుమార్ రెడ్డి, రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన వాటిని విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించి, సంతోషం వ్యక్తం చేశారు. తమ అభిప్రాయాలను మాటలద్వారా కాకుండా పేపర్‌పైన వ్రాసి బాక్స్‌లో వేశారు. తమ చిన్నారులలో ఇంత నైపుణ్యం, ప్రతిభ దాగి ఉందా! అని ఆశ్చర్యంతో పాటు హర్షం కూడా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ఇంచార్జులు జయంతి రెడ్డి, జయసుధ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు , విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కేజీవీబీలో మంచినీటి కష్టాలు

నవతెలంగాణ- దౌల్తాబాద్



మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని కస్తూర్బా బాలికల పాఠశాలలో గత మూడు రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో బాలికలు అవస్థలు పడుతున్నారు. ఇటీవల స్థానిక శాసనసభ్యుడైన మానవనేని రఘునందన్ రావు అకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో నీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తించారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాధికారితో చరవాణిలో మాట్లాడినా నేటి వరకు నీటి సౌకర్యం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు నీటి కోసం పిల్లలు అవస్థలు పడుతున్నారు. పాఠశాల ప్రారంభం నుంచి నేటి వరకు పాఠశాలకు నీటి సౌకర్యాన్ని ఏర్పాటు లేకపోవడంతో బాలికలకు అవస్థలు తప్పడం లేదు. పాఠశాలకు ప్రత్యేక బోరుబావిని తవ్వించాలని ప్రజాప్రతినిధులకు అనేకమార్లు పాఠశాల అధ్యాపక బృందం మొరపెట్టుకున్నా ఫలితం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

వాసురెడ్డి మృతి తీరని లోటు

నవతెలంగాణ-నార్సింగి

రామాయంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆర్ఎస్ వాసు రెడ్డి గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. వాసురెడ్డి మృతి పట్ల నార్సింగి జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి సంతాపం తెలియజేశారు. వాసురెడ్డి మృతి తీరని లోటని కృష్ణా రెడ్డి అన్నారు. బీజేపీ తరపున 1984లో పోటీ చేసి గెలుపొందిన వాసురెడ్డి, అనంతరం తెరాసలో చేరి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని, ఆయన సేవలు ఎనలేనివన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానన్నారు.

గణేశుని దయవల్ల మూడోసారి అధికారంలోకి వస్తాం

నవతెలంగాణ- గజ్వేల్



గణేశుని దయవల్ల మూడోసారి భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వస్తుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్ అన్నారు. గురువారం తన వార్డులో గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేశుని దయవల్ల ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి అధికారం చేపడతారని ఆమె తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. తమ వార్డులో ప్రత్యేక పూజలతో చేసి భారత రాష్ట్ర సమితి అధికారం రావాలని కోరుకున్నాం అన్నారు. ఈ ప్రత్యేక పూజలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కవిత ధర్నాతోనే దిగివచ్చిన కేంద్రం

నవతెలంగాణ-గజ్వేల్



మహిళా బిల్లు రిజర్వేషన్ మోదం పొందాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మహిళా బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని గతంలో ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద దీక్ష చేశామని ఆ దీక్షలో తాను పాల్గొన్నట్లు ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత దీక్షతో కేంద్రంలో కదిలి వచ్చి మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించిందని ఆమె గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రి హరీష్ రావు ఎంపీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో,ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించమని కౌన్సిలర్ బాలమణి పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూరు గ్రామానికి చెందిన ఇమ్మడి నరసయ్య, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలిసిన మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతిని కుటుంబ సభ్యులను ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, రేబర్తి పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డిలు పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నంద శ్రీనివాస్, ఇమ్మడి పరుశరాములు, పాకాల ఆదాం, ప్రవీణ్ కుమార్, సోషల్ మీడియా ఇంచార్జ్ పాకాల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల కేంద్రంలో సుర్వి విజయ అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా, ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, రైతు బంధు సమితి మండలాధ్యక్షులు సాయిరెడ్డి చంద్రశేఖర్ బాధిత కుటుంబాన్ని వేర్వేరుగా పరామర్శించి, చేరో.రూ. 5వేలు,10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారితో పాటు సీనియర్ నాయకులు ఆంజనేయులు శ్రీనివాస్ రవి నవీన్ రాజు , సుర్వి బాలకృష్ణ , సుర్వి శ్రీనివాస్ గౌడ్ , సుర్వి నాగరాజు , సుర్వి రమేశ్ , సుర్వి ఆంజనేయులు, సుర్వి నవీన్, సుర్వి శ్రీకాంత్ తదితరులున్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో బత్తుల చంద్రవ్వ, బోయిని వెంకటయ్య, మంగలి స్వామి, అనారోగ్యంతో ముగ్గురు మరణించారు. చరవాణి ద్వారా విషయం తెలుసుకున్న మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆర్గనైజేషన్ చైర్మన్ డా, మైనంపల్లి రోహిత్ తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున కమ్మరి రవి ఆధ్వర్యంలో అందజేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ఓ సభ్యులు వెల్దుర్తి వెంకటేష్, గుమ్ముల అజయ్, బోయిని నాగరాజు, కమ్మరి రవి, గాలం లక్ష్మణ్, మంగలి స్వామి, కోవూరు నవీన్ రెడ్డి, బత్తుల ప్రవీణ్ ,పాపి పురుషోత్తం, వెంకటేష్ , రమేష్ , నర్సింలు , మహేష్ శ్రీనివాస్ , శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో బీజేపీ నాయకులు ప్రణయ్ కుమార్ నాన్న , మంగలి ప్రవీణ్ నాన్న మరణించిన విషయం తెలుసుకొని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్దన్ రెడ్డి ఒక్కో కుటుంబానికి వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వారికి రూ.5 వేల చొప్పున అందజేశారు. తదనంతరం జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ వారిని పరామర్శించి వాళ్ళ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే వీరి కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. వీరితో పాటు మండల అధ్యక్షులు చంద్రశేఖర్ కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, నరేష్, మోర్చా అధ్యక్షులు వెంకటేష్, బూత్ అధ్యక్షులు ధర్మారెడ్డి, స్వామి, నవీన్, బాస రాములు, లింగం, డీలర్ తిరుపతి, గోపరి నర్సింలు తదితరులు అంత్రక్రియలో పాల్గొన్నారు

వతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన కంపెసత్తరి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి సహకారంతో మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు మధు, బొమ్మెన మల్లేశం. గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన సత్తరి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి రూ.5 వేలను మృతుని కుటుంబానికి పార్టీ నాయకుల చేత అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి, ఉపసర్పంచ్ రమేష్ వార్డు సభ్యులు, ఎంపీటీసీ నంద్యాల బాల్ రెడ్డి, కడబోయిన మల్లేశం , కురుమ సంగం నాయకులు పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రిలోకి వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ప్రతి నిరుపేదకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ అందజేశారు. అనారోగ్యం కారణంగా మున్సిపల్ కేంద్రానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులు సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన రూ.1.68 లక్షలు విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలంటే ఎన్నో కార్యాలయాలు తిరిగి విసిగిపోయే వారన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రజలకు అందుబాటులో ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి నిధులను మంజూరు చేసి ఆదుకుంటున్నారని తెలిపారు. పేద ప్రజల కోసం ఎల్లవేళల అండగా కెసిఆర్ ప్రభుత్వం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాస్, కమిషనర్ మోహన్, కౌన్సిలర్లు భగవాన్ రెడ్డి, మామిడి వెంకటేష్, నాయకులు కృష్ణ, రవీందర్ గుప్తా, వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలను ఉన్నత పాఠశాలకు తరలించాలి

- నిలిచిన నూతన పాఠశాల భవన నిర్మాణం పనులు
- విద్యార్థులకు తీరని ఇక్కట్లు
- విద్యార్థుల తల్లిదండ్రుల రాస్తా రోకో

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కష్టాలు తీరడం లేవు. ప్రాథమిక పాఠశాలను ఉన్నత పాఠశాలకు తరలించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం రాస్తారోకో చేపట్టారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని, నూతన భవనం నిర్మించాలని గతంలో విద్యార్థుల తల్లిదండ్రులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించగా, మండల విద్యాధికారి బుచ్యా నాయక్ స్థానిక జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, సర్పంచ్ ఎఱ్ఱం అశోక్ గుప్తా తదితరులు విషయాన్ని పరిశీలించి ఉన్నత పాఠశాలను ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలకు తరలించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాత పాఠశాల స్థానంలో నూతన భవనం నిర్మాణం ప్రారంభించి పాత భవనానికి కూల్చివేసి నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. కానీ, నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి.

రెండు కారణాలతో నిలిచిన పనులు

పాఠశాల భవన నిర్మాణ పనులు రెండు కారణాల వల్లనే అర్ధాంతరంగా నిలిచిపోయాయని తెలుస్తుంది.పాత భవనం మొత్తాన్ని కాకుండా, తర్వాత నిర్మించిన రెండు గదులు బాగానే ఉన్నందువల్ల వాటిని కూల్చకుండా నిర్మాణం చేయాలనుకున్నారని, కానీ ఎలాగో నూతన భవనం నిర్మించాలని నిర్ణయించినందుకు ఆ రెండు గదులను కూడా కూల్చి మొత్తం పాఠశాలను నూతనంగా నిర్మించడానికి ప్రతిపాదనలు పంపించారు. వాటికి కూడా నిధులు మంజూరు కానున్నందున పనులు ఆపారని తెలిసింది. కాగా, మండల ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి గ్రామానికి చెందిన ఒకరు పెద్ద మనసుతో వేరే చోట తన స్వంత జాగాలో పాఠశాల భవనం నిర్మాణం కొరకు స్థలాన్ని దానం చేశారని, దానికి కావలసిన అనుమతులకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని, అవి పూర్తి అయిన వెంటనే అక్కడే నిర్మాణం చేస్తారనే కారణం కూడా కనిపిస్తుంది. నిర్మాణం నిలుపుదలకు గల కారణాన్ని కాంట్రాక్టర్‌ను వాకబు చేయగా నిర్మాణ సామాగ్రి అంతా సిద్ధం చేసి నిర్మాణ స్థలంలో ఉంచానని, తనకు పనులు నిలపాలని స్థానిక నాయకులు ఆదేశించడం వల్లనే పనులు నిలిపానని వివరించారు.

విద్యార్థులకు తప్పని ఇక్కట్లు

పాఠశాల భవన నిర్మాణ పనులు ఆగిపోవడానికి కారణం ఏదైనా గాని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాత్రం ఇక్కట్లు తప్పడం లేవు. కొద్ది రోజుల క్రితం కొందరు ఆకతాయిలు పాఠశాల గదులలో మూత్ర విసర్జన చేసి, గోడలపై అసభ్య చిత్రాలు వేసి ఇబ్బంది పెట్టగా, ఇప్పుడు తాజాగా పాఠశాలకు ప్రహరీ గోడ లేనందున పాఠశాల ఆవరణలో కుక్కలు, పందులు మలవిసర్జన చేస్తూ పాఠశాల ఆవరణలోకి అడుగు పెట్టకుండా చేస్తున్నాయి.



రోడ్డెక్కిన విద్యార్థుల తల్లిదండ్రులు

విద్యార్థులు తరగతి గదులలో కూర్చోవడానికి వీలులేకుండా దుర్గంధం వస్తుండడంతో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు ఇలాంటి పరిస్థితులలో పిల్లలను ఎలా చదివిస్తారని, పిల్లలు రోగాల బారిన పడితే ఎవరు బాధ్యులు అని, వెంటనే తమ పిల్లల తరగతులకు ఇక్కడి నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనానికి తరలించాలని డిమాండు చేస్తూ గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట గ్రామ రహదారిపై స్థానిక నాయకులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో చేశారు. వారికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ సంఘీభావం తెలిపారు. ధర్నా విషయం తెలుసుకున్న పోలీసులు చేరుకుని గ్రామ సర్పంచ్, మండల విద్యాధికారి దృష్టికి విషయం వెళ్లిందని, సర్పంచ్ తాత్కాలిక పాఠశాల కొరకు భవనం అద్దెకు తీసుకున్నారని, తక్షణమే పాఠశాలను తరలిస్తున్నామని తల్లిదండ్రులను సముదాయించారు. అక్కడి నుంచి పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు ప్రాథమిక పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకే తరలించాలని, వేరే చోటైతే తాము ఒప్పుకోమని తీర్మానం చేసి మండల విద్యాధికారి బుచ్యా నాయక్‌కు దరఖాస్తు పత్రం రాసి సంతకాలు చేశారు. విద్యాధికారి శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని విద్యాధికారి తెలిపారు.

ఒంటరి మహిళలు ఉపాధిని పొందాలి

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



ఐటీసీ సంస్థ ఒంటరి మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ఉద్దేశంతో అందజేస్తున్న కుట్టు మిషన్లు కిరాణా సామాగ్రి బట్టల షాపులతో ఉపాధిని పొందాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భాషా బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఐ టి సి బంధన్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి పిట, అగ్రహారం, గౌతజిగూడ గ్రామాలకు చెందిన ఒంటరి మహిళలకు సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు, ఎనిమిది వేల విలువచేసే కిరాణా సామాగ్రి, బట్టలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు భాషాపైన చంద్రశేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఒంటరి మహిళలకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో చేపట్టిన బంధన్ సంస్థను ఆయన అభినందించారు. ఎలాంటి ఉపాధి లేక ఒంటరి మహిళలు ఇబ్బందులు పడకూడదని లక్ష్యంతో వారిని ప్రోత్సహించడం అభినందనీయమని సంస్థ ద్వారా అందజేస్తున్న వాటితో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణు కుమార్, నాయకులు కుమార్ గౌడ్, సంస్థ ప్రతినిధులు ఆయా గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ విజయం ఖాయం

- సీనియర్ నాయకుడు పుల్లబోయిన మల్లేశం

నవతెలంగాణ-కౌల్దారం



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పుల్లబోయిన మల్లేశం పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమిలేదని విమర్శించారు. హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నేడు ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. దళితులకు మూడెకరాల భూపంపిణీ, ఏకకాలంలో రైతు రుణమాఫీ, డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు లబ్దిచేకూరిందని గుర్తుచేశారు. అందుకోసం నియోజకవర్గ ప్రజలు ఇందిరమ్మ రాజ్యాం మరోసారి రావాలని కోరు కుంటున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా నియోజకవర్గంలో బలమైన నాయుడు బిసి సామాజిక వర్గానికి చెందిన మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ గాలి అనిల్ కుమార్‌ను అధిష్టానం బరిలో దింపే యోచనలు కన్పిస్తున్నాయన్నారు. అందుకోసం ప్రజలు పూర్తి మద్దతు తెలుపుతున్నారన్నారు. దీంతో గాలి అనిల్ కుమార్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటనలు చేస్తూ ప్రజలకు ఎనలేని సేవలను అందిస్తున్నారన్నారు. ఆయన నాయకత్వాన్ని మరింత బలపరిచే దిశగా కార్యకర్తలు ముందుకు పోతున్నారని తెలిపారు.

ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రైవేట్ పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయలకు మంత్రి హరీశ్ రావు చొరవతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నామని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తెలిపారు. డిఎంహెచ్వో డాక్టర్ కాశీనాథ్, ఓఎస్డి బాలరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేరుగు రాజనర్సులు స్థానిక క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిత్యం స్కూల్‌లో పాఠాలు చెప్పి, ఒత్తిడిలో ఉండి వారి ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా ఉంటారని, అది దృష్టిలో పెట్టుకొని మంత్రి హరీశ్ రావు ఆదేశాలతో ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. స్కూల్స్ యజమాన్యాలు ఇటీవలే కోరారని, జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, వారి కుటుంబీకుల అందరికీ కూడా మెడికల్ క్యాంపు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. 23న హుస్నాబాద్ డివిజన్‌లోని కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో, 24న సిద్దిపేట డివిజన్‌లోని అంబిటేస్ పాఠశాలలో, 28న దుబ్బాక డివిజన్లోని మిరుదొడ్డిలో బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాల ఆవరణలో, 30న చేర్యాల డివిజన్లోని వికాస్ గ్రామర్ స్కూల్ ఆవరణలో, అక్టోబర్ 1న గజ్వేల్ డివిజన్లోని సాయి జి డి ఆర్ హై స్కూల్ ఆవరణలో హెల్త్ క్యాంపులు నిర్వహించబడతాయని కాశీనాథ్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న డివిజన్‌లో క్యాంపులు నిర్వహించిన తర్వాత, ఎవరికైనా వైద్యపరమైన ఇబ్బందులు ఉన్నట్లయితే వారిని మెగా హెల్త్ క్యాంప్‌కి మళ్ళీ పిలవడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 13న సిద్దిపేట పట్టణంలోని మెరీడియన్ పాఠశాల ఆవరణలో మళ్లీ వారికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ట్రస్మా అధ్యక్షులు సోమేశ్వర్ రెడ్డి, కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, క్యాషియర్ కుంట రాజు, సిద్దిపేట టౌన్ అధ్యక్షులు మోహన్ కుమార్, ట్రెజరర్ రవి, ఇ భాస్కర్ రెడ్డి, రవి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి భవన నిర్మాణానికి స్థల పరిశీలన

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కాళ్లకల్లో ఐటీసీ ఎమ్మెస్ కే వాష్ సంస్థ పరిశ్రమ ఆధ్వర్యంలో నూతన అంగన్వాడీ భవనాన్ని మంజూరు చేయగా గ్రామ సర్పంచ్ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ స్థలాన్ని పరిశీలించారు. ఐటీసీ ఎమ్మెస్ కే వాష్ సంస్థ పరిశ్రమ సిఎస్ఆర్ నిధులతో 10 లక్షల వ్యయంతో నూతన అంగన్వాడి భవనాన్ని నిర్మాణానికి నిధులను మంజూరు చేసింది. అందులో 10 శాతం గ్రామపంచాయతీ నుంచి నిధులు కేటాయించాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామంలో నాలుగు అంగన్వాడి సెంటర్లు ఉండగా ఒకటి మినహా మూడు సెంటర్లు అద్దే భవనాల్లోనే కొనసాగుతున్నట్టు తెలిపారు. కాగా ఐటిసి ఎమ్మెస్ కే వాష్ సంస్థ పరిశ్రమ ద్వారా నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గురువారం పరిశ్రమ ప్రతినిధులతో కలిసి గ్రామంలో స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, సంస్థ ఇంజనీర్లు సుబ్బయ్య, శాంతి వర్ధన్, ఏపీవో కళ్యాణ్, నాయకులు వర్గంటి మురళి వర్గంటి నరసింహ తదితరులు పాల్గొన్నారు

పంజ చంద్రం లేని లోటు పార్టీకి తీరనిది

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



పంజ చంద్రం లేని లోటు పార్టీకి తీరనిదని దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. దుబ్బాక మండలం హసన్ మీరాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త , గ్రామ అధ్యక్షుడు పంజ చంద్రం ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. గురువారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంగరీ రవి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో క్రియాశీలకంగా పని చేసే చంద్రం మృతి పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటన్నారు. మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి సీఎస్ఆర్ చేయూతనందించారన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి,ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ బాల్ రెడ్డి,అనంతుల రాజు తదితరులు పాల్గొన్నారు.

సాయి కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-జగదేవపూర్



రాగుల సాయి కుటుంబానికి అండగా ఉంటామని జగదేవపూర్ మండల సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్ గురువారం తెలిపారు. జగదేవపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు రాగుల సాయి కుమార్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమైన విషయమన్నారు. గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అంటే ఒక కుటుంబానికి అండ అని గుర్తు చేశారు. సాయి కుమార్ కుటుంబానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పటికి అండగా ఉంటుందన్నారు. సాయి మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్, ఉప సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బింగి మల్లేశం, మండల ఉపాధ్యాక్షులు బండ శ్రీను,నాయకులు అలీ రాజా, మహేష్, బాబు యువకులు తదితరులు పాల్గొన్నారు.

వానాకాలం, యాసంగికి భారీగా రాయితీలు

నవతెలంగాణ-నార్సింగి





వానాకాలం, యాసంగి 2023కిగాను రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ పంట సాగుకు భారీగా రాయితీ ఇస్తుందని నార్సింగి మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి తెలిపారు. ఎస్సీ ఎస్టీ లకు వంద శాతం, బీసీ ఓసి లకు ఎనభై శాతం రాయితీ ఇస్తున్నారని, ఆయిల్ పామ్ పంటకు కావాల్సిన డ్రిప్‌లను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామన్నారు. పూర్తి వివరాలకు ఫీల్డ్ అధికారి (8074194796), హార్టికల్చర్ అధికారి (7997725163), మండల వ్యవసాయ అధికారి (9440647274)ని సంప్రదించాలన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ పంట పై అందిస్తున్న భారీ రాయితీ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతు బంధు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ ఎన్నం లింగా రెడ్డి కోరారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

నవతెలంగాణ-కౌల్దారం



ఉపాధి హామీ పథకం పనులపై మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిక శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహిస్తామని ఎంపీడీఓ గణేష్ రెడ్డి తెలిపారు. జులై 01, 2021 నుంచి మార్చి 31, 2023 వరకూ మండలంలో నిర్వహించిన 15వ విడత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై ఈ ప్రజావేదిక జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

నిరుపేదల ఆపద్బాంధువుడు కేసీఆర్

నవతెలంగాణ-జగదేవపూర్



నిరుపేదలకు ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్ అని, సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం అని సర్పంచ్ యాదలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన కేశపూరం వనజ అనారోగ్యంతో హాస్పిటల్‌లో చేరగా అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు అయ్యాయి. కాగా సర్పంచ్ యాద లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాగా సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంజూరైన రూ.12 వేల విలు వ చేసే చెక్కును గురువారం లబ్ధి దారులకు అందజేశారు. సీఎం సహాయ నిధికి సహకరించిన సీఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర యఫ్ డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోకల రాంచంద్రం, రాగుల యాదగిరి, అనేమైన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

నవతెలంగాణ- దుబ్బాక: దుబ్బాక పురపాలిక పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి మండలాలకు చెందిన 268 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే రఘునందన్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. బీజేపీ సీనియర్ నాయకులు అంబటి బాలేష్ గౌడ్,రగోత్తంపల్లి సర్పంచ్ రెడ్డి దేవి రెడ్డి, అరిగే కృష్ణ,పుట్ట వంశీ, సుంకోజు ప్రవీణ్ కుమార్ పలువురున్నారు.

నవతెలంగాణ-మర్కుక్

సిఎం సహాయ నిధి పేదలకు వరమని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన సొక్కుల కొండల్ రెడ్డికి రూ.5 వేల సిఎం సహాయనిధి చెక్కును గ్రామ సర్పంచ్ చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డిలతో కలిసి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు.ఈ సందర్భంగా సిఎం కెసిఆర్, ఆర్థిక మంత్రి హరీశ్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం బందారం గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రైతుబంధు సమితి మండల కన్వీనర్ రాగల దుర్గయ్య గురువారం అందజేశారు. గ్రామానికి చెందిన నిమ్మ రాజిరెడ్డికి రూ. 60 వేలు, మేడబోయిన ఐలయ్యకు రూ. 1.20 లక్షలు, జ్యోతికి రూ.20 వేలు, గడ్డం పూజకు రూ.15 వేల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంఆర్ పేదలకు అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్, గొట్టే ఐలయ్య, ఎల్లగౌడ్. గుర్రాల రామస్వామి. నీల నర్సిములు ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేస్ట్ టు వండర్ పోస్టర్ ఆవిష్కరించిన చైర్మెన్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం వేస్ట్ టు వండర్ కాంపిటీషన్ పోస్టర్‌ను మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రజిత మాట్లాడుతూ పట్టణంలో ఉత్పత్తి అయ్యే చెత్త నుంచి నూతన వస్తువులను తయారుచేసి మీలో ఉన్న సృజనాత్మకంగా వెలికితీయడానికి ఇదొక సువర్ణ అవకాశమన్నారు. పట్టణ ప్రజలు, యువత, స్కూల్ పిల్లలు అందరూ ఈ కాంపిటీషన్ లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పర్సన్ ఐలేని అనిత రెడ్డి , కమిషనర్ రాజశేఖర్ , కౌన్సిలర్స్ గోవిందు రవి, మ్యాదరబోయిన శ్రీనివాస్ , కో ఆప్షన్ సభ్యులు ఐలేని శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐకెపిలో చిరుధాన్యాలపై మహిళలకు అవగాహన



నవతెలంగాణ-మద్దూరు: మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో పోషణ మాసం సందర్భంగా అంగన్వాడి ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి చేర్యాల ఐసిడిఎస్ సిడిపిఓ శారద ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, సూపర్వైజర్ పుష్పలత, ఏపిఎం బాబురావు, సీసీలు, ప్రేమలత, మహేందర్, సిద్ది మల్లయ్య, అంగన్వాడి టీచర్లు బేజాడి యాకమ్మ, పబ్బతి దుర్గలత, బోయిని భాగ్యమ్మ ,గజ్జల మౌనిక, తదితరులు పాల్గొన్నారు

రేవంత్‌కు అక్షరయాన్ పురస్కారం



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న యాడవరం రేవంత్ గౌడ్‌కు తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్ వారు ప్రతి సంవత్సరం సాహిత్యంలో వివిధ విభాగాల కింద ఇచ్చే పురస్కారం 2022 సంవత్సరానికి బాలరచయితల విభాగంలో వివిధ ప్రక్రియలలో రచనలు చేస్తున్న యాడవరం రేవంత్ గౌడ్ ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ సునయన తెలిపారు. ఈ నెల 23న తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో రేవంత్ గౌడ్‌కు రూ.2500ల నగదుతో పాటు, జ్ఞాపికను శ్రీ ఫౌండేషన్ ద్వారా బండారు జయశ్రీ అందజేయనున్నట్లు అధ్యక్షులు సుధాశేఖర్ పేర్కొన్నారు. రేవంత్ గౌడ్ కు పురస్కారం రావడం తమకు గర్వకారణమని, భవిష్యత్తులో ఇలాంటి పురస్కారాలు మరెన్నో పొందాలని పాఠశాల ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. సిద్దిపేటకు చెందిన ప్రముఖ బాల సాహిత్య రచయితలు గరిపల్లి అశోక్, ఉండ్రాళ్ళ రాజేశం, చంద్రకాంత్, బస్వ రాజ్ కుమార్, కోణం పర్శరాములు, పెందోట వెంకటేశ్వర్లు, వర్కోలు లక్ష్మయ్య, బైతి దుర్గమ్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాల్ పోస్టర్లను సర్పంచ్ జనార్ధన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామంలోని ప్రజలు తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులో వేయాలని ఆయన కోరారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి సాధ్యమని పరిశుభ్ర గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండి ఆరిఫ్, ఎంపీటీసీ బొప్ప కనకమ్మ నాగయ్య, చేర్యాల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎం.డి తాజ్ మహమ్మద్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు ఎండి అబూ షరీఫ్, దాసు మహేందర్, ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు ఎల్లమ్మ, మంజుల, రేణుక, తదితరులు పాల్గొన్నారు

గ్రంథాలయానికి కుర్చీల వితరణ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రానికి చెందిన లింగాల దీలిప్ కుమార్, వర్షిత్ తమ తాతమ్మ లింగాల కనుకవ్వ-మల్లయ్య జ్ఞాపకార్థం సుమారు రూ.5 వేల విలువైన 10 కుర్చీలను స్థానిక గ్రంథాలయానికి గురువారం వితరణ చేశారు. గ్రంథాలయంలోని పాఠకుల సౌకర్యార్థం కుర్చీలను అందజేసిన యువకులను గ్రంథాలయ నిర్వహాకుడు జంగిటి చంద్రయ్య అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

ప్లాస్టిక్ వాడకుండా పర్యావరణం కాపాడుదాం



నవతెలంగాణ-నంగునూరు

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకుందామని గ్రామ సర్పంచ్ చల్ల దశమంతా రెడ్డి,సొసైటి చైర్మన్ కోల రమేష్, మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు చౌడుచెర్ల జయపాల్ రెడ్డిలు అన్నారు. గురువారం నంగునూరు మండలం ఖాతా,నంగునూరు గ్రామాల్లో మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు ఉపాధి కూలీలకు జ్యూట్ బ్యాగులు, స్టీల్ క్యారేజ్ డబ్బా, స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆరెపల్లి రాములు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పోషణ మాసోత్సవాలు



నవతెలంగాణ-మర్కూక్

పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తీసుకోవటంతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని గంగాపూర్-యూసుఫ్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గంగాపూర్-యూసుఫ్ ఖాన్‌పల్లిలో గురువారం పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం, చిరుధాన్యాలపై అంగన్‌వాడీ టీచర్ నాగమణితో కలసి అవగాహన కల్పించారు. గర్భిణీలు, చిన్నారులు విటమిన్‌లు, ఖనిజ లవణాలు వంటి లోపంతో అనేక వ్యాధుల బారిన పడేందుకు అవకాశం ఉంటుందన్నారు. బరువు తక్కువ ఉన్న చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి తల్లి, బిడ్డకు సరైన పోషణతో పాటు ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. గ్రామాల్లో అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రేణుక, అశావర్కర్ లక్ష్మీ బాయి. సిఎ కవిత, గర్భిణీలు, బాలింతలు తదితరులున్నారు.

నేడు నటులు, కళాకారుల సమావేశం

నవతెలంగాణ-సిద్దిపేట

మంత్రి క్యాంపు కార్యాలయంలోని హాల్‌లో శుక్రవారం మధ్యాహ్నం సిద్దిపేట జిల్లాలో ఉన్న సినిమా, యూట్యూబ్ , నాటక రంగ నటీనటులు, కళాకారులు, సాంకేతిక నిపుణులతో సమావేశం జరుగుతుందని సిద్దిపేట మూవీ ఆర్టిస్ట్ అండ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కర్రోల్ల చిరంజీవి తెలిపారు. మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు ఉంటుందని అన్నారు. అందర్నీ ఒకటిగా కలిసి సమావేశమై కళాకారుల సమస్యలపై, ఇతర అంశాలపై చర్చలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు .

గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన మంజులరెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని ఆరెపల్లిలోని హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధునికి గురువారం హుస్నాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకురాలు, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మ్యాదర బోయిన వేణు గారు. హనుమాన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐలో మిగిలి ఉన్న సీట్ల ప్రవేశాలకు 23 చివరి తేది

నవతెలంగాణ-దుబ్బాక

ఐటిఐలో మిగిలి ఉన్న సీట్ల ప్రవేశాలకు ఈనెల 23 వరకు అవకాశముందని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ తెలిపారు. దుబ్బాకలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఫిట్టర్ ట్రేడ్ లో 13 సీట్లు ఖాళీగా ఉన్నాయని వీటి భర్తీ కోసం ప్రభుత్వం ఈ నెల 23 వరకు అవకాశం కల్పించిందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకున్న వెంటనే అడ్మిషన్స్ పొందవచ్చని సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రారంభోత్సవానికి ముస్తాబు అవుతున్న అభివృద్ధి పనులు

- రూ 29 కోట్లతో చిల్డ్రన్ ఆస్పత్రి నిర్మాణం
- రూ 80 లక్షలతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవనం నిర్మాణం
- రూ 5 కోట్లతో మోడల్ బస్ స్టేషన్
- సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు ప్రయత్నం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నారు. ఈ వారంలోనే ప్రారంభించాలని ప్రయత్నించినా పూర్తిస్థాయిలో పనులు కాకపోవడం వల్ల వాయిదా వేసినట్లు సంబంధిత శాఖ అధికారులు తెలిపారు. సీఎం కేసీఆర్ గజ్వేల్ పర్యటన చేస్తారని రెండు నెలల క్రితమే ప్రచారం జరిగినా ఆ పర్యటన వాయిదా పడుతూ వస్తుంది. ఈ నేపథ్యంలో గజ్వేల్ పట్టణంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ను తీసుకురావాలని మంత్రి తన్నీరు హరీష్ రావు దృష్టికి స్థానిక ప్రజాప్రతినిధులు తీసుకపోయారు. ఈ విషయంలో మంత్రి హరీష్ రావు ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. సీఎం కేసీఆర్ పర్యటనకు రాకపోతే మంత్రి హరీష్ రావు చేతుల మీదుగానే అభివృద్ధి పనులను ప్రారంభించే అవకాశం ఉంది.

రూ.29 కోట్లతో మాతా శిశు ఆసుపత్రి

గజ్వేల్ పట్టణ నడిబొడ్డున రూ 29 కోట్లతో మాతా శిశు ఆసుపత్రిని నిర్మాణ పనులు దాదాపు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉన్నది. అక్కడక్కడ కొంచెం పనులు ఉన్నప్పటికీ అవి పూర్తి చేసేందుకు సంబంధిత కాంట్రాక్టర్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఐదు నెలల క్రితమే మంత్రి హరీష్ రావు ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేసి పనులు నాణ్యతగా ఉండాలని తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రితో పాటు ఆసుపత్రులు పనిచేసే వైద్యులకు సిబ్బందికి ప్రత్యేక కాంప్లెక్స్ సైతం నిర్మిస్తున్నప్పటికీ ఆసుపత్రి పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. తర్వాత వైద్యులు, సిబ్బంది ఉండే కాంప్లెక్స్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు మంత్రి సూచించారు. సకల వసతులతో మాతా శిశు సంక్షేమ ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేసుకుంది. తెలంగాణ ప్రాంతంలో 100 పడకల మాత శిశు సంక్షేమ ఆస్పత్రి గజ్వేల్ లో మాత్రమే ఉందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా రాజీవ్ గాంధీజాతీయ రహదారి పొడవు నా ఉన్న పట్టణాలు గ్రామాల్లో ఎక్కడ కూడా మాతా శిశు సంక్షేమ ఆస్పత్రి లేకపోవడం వల్ల గజ్వేల్‌లో సీఎంకేసీఆర్ కృషితో నిర్మాణం పూర్తిచేసుకుంది.

రూ 11 కోట్లతో మూడు బస్ స్టేషన్లు

గజ్వేల్ పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో రూ ఐదు కోట్ల రూపాయల నిధులతో మోడల్ బస్టాండ్లను నిర్మించారు. గజ్వేల్ పట్టణానికి రింగ్ రోడ్డుకు సమీపంగా బస్టాండ్ పనులు పూర్తి చేశారు. అయితే పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో మోడల్ బస్టాండ్ నిర్మించారు. అనేక కోర్టు కేసులు, స్థానిక ప్రజల విమర్శల మధ్య మోడల్ బస్టాండ్ స్టేషను పూర్తి చేశారు. నాలుగు ప్లాట్ ఫారాలతో ఈ బస్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేశారు. రాత్రి వేళలో మాత్రం ప్రయాణికులు అక్కడే దిగితే ఆటోలు రాకపోతే బతుకు బస్టాండ్ అని చెప్పాలి. ఇదే విమర్శలతో స్థానిక



ప్రజాప్రతినిధులు స్పందించి గజ్వేల్ పట్టణంలో బస్టాండ్ నిర్మాణం జరగాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రేకుల షెడ్యూల్లో కొనసాగుతున్న బస్టాండ్ స్థలంలో మరో రూ 2.50 కోట్ల నిధులతో పట్టణ నడివొడ్డున మరో బస్టాండ్ నిర్మాణ చేపడుతున్నారు. ప్రస్తుతం బేస్మెంట్ స్థాయిలో పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం పట్టణానికి రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న బస్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి కావడంతో దాని ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో మరో 3.50 కోట్లు నిధులు మంజూరు చేసి మోడల్ బస్టాండ్ నిర్మిస్తున్నారు. ఈ బస్టాండ్ కూడా బేస్మెంట్ స్థాయిలో ఉన్నది. గజ్వేల్ పట్టణంలో రెండు బస్టాండ్లు నిర్మాణం చేపడుతుండగా,



ప్రజ్ఞాపూర్‌లో ఇప్పటికే పాత బస్టాండు బస్ డిపో వద్ద ఉండగా ప్రస్తుతం ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో మరో బస్టాండ్ నిర్మిస్తున్నారు.

రూ 80 లక్షల నిధులతో మోడల్ అంబేద్కర్ భవనం

గజ్వేల్ పట్టణ నడిబొడ్డున అంబేద్కర్ చౌరస్తాలో మోడల్ అంబేద్కర్ భవనాన్ని నిర్మాణం పూర్తి చేశారు. అనేక హంగులు సమకూర్చి అంబేద్కర్ భవనాన్ని రూపుదిద్దారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ శాఖ అధికారులు రోడ్డు నిర్మాణంలో భాగంగా అంబేద్కర్ కాంపౌండ్ వాల్ కూల్చివేయడంతో స్థానిక అంబేద్కర్ సంఘం నాయకులు రాస్తారోకోకు దిగారు. దీని మూలంగా నూతన భవనాలు నిర్మిస్తామని స్థానిక ప్రజాప్రతినిధులు హామీ ఇవ్వడంతో పాత భవనం కూల్చివేసి అదే స్థలంలో రూ 80 లక్షల రూపాయల నిధులను ఇప్పటివరకు ఖర్చు చేశారు. మొదటగా రూ 50 లక్షల రూపాయల సరిపోతాయని భావించిన సంబంధిత అధికారులు మరిన్ని సౌకర్యాలు సమకూర్చడంతో మరో రూ.30 లక్షల వరకు నిధులు అవసరం ఉంటాయని చెప్పడంతో నిధులు మంజూరు చేసి లిఫ్ట్ సౌకర్యాలు కూడా అంబేద్కర్ భవనానికి సమకూర్చారు. మోడల్ అంబేద్కర్ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. దీంతో దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిల బెట్టుకోవాలి

- మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- సెప్టెంబర్ 28 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపు



నవతెలంగాణ-కొండపాక: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి, పెంచిన వేతనాలు చెల్లించాలని పెండింగ్ బిల్లులు తక్షణమే ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం రోజున ఎం.ఈ.ఓ, ఆఫీసులో ఐఆర్‌పి శ్రీకాంత్‌కు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జులై15 తారీకున ప్రెస్‌మీట్‌లో చెప్పిన మాటలు రాష్ట్ర నాయకత్వంతో ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాకపోవడం శోచనీయమన్నారు. హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. పెండింగ్ బిల్లులు మూడు నాలుగు నెలల నుంచి ఇవ్వకపోవడంతో, కార్మికులు లక్షలాది రూపాయలు అప్పులు చేసి ఇబ్బందులకు గురవుతున్నారు. కార్మికులకు రూ.3000 ఇస్తానని ప్రకటించి నేటికి మూడు నెలలు కావస్తున్న అమలు జరపకపోవడంలో అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. మాటలకు పరిమితం తప్ప అమలు చేయడంలో విఫలమవుతున్నారన్నారు. బిల్లులు, కార్మికుల ఖాతాలో రూ.3000 లు జమ చేయాలని డిమాండ్ చేశారు. కొత్త మెనూ పెట్టాలని చెప్పడం తప్ప దానికి బడ్జెట్ కేటాయించకపోవడం బాధాకమన్నారు. పాత మెనూ కొనసాగించాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 28 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి బాల్ నరసయ్య, నీలారెడ్డి,నాయకులు గజ్వేల్ లక్ష్మి, కొమ్ము పద్మ, గిరిజ,జి. కృష్ణ,కవిత, మల్లవ్వ, యాదవ్వ, నాగలక్ష్మి రమేష్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేతన సవరణ సంఘం వేసి మధ్యంతర భృతి ప్రకటించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు జూలై నుంచి అమలు కావాల్సిన నూతన వేతన సవరణ సంఘాన్ని వెంటనే ప్రకటించాలని, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జి తిరుపతిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బూరుగుపల్లి , ఇమామ్ బాద్ , లింగారెడ్డిపల్లి , మందపల్లి, కేసీఆర్ నగర్, బక్రీ చేప్యాల, వెల్కటూర్, తదితర పాఠశాలల్లో సభ్యత్వ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం పూట అల్పాహారం ఇవ్వడాన్ని టిపిటిఎఫ్ స్వాగతిస్తుందన్నారు. పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులన్నీ వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన మూడు డిఏలు చెల్లించాలని, పాఠశాలల్లో పరిశుభ్రత కొరకు స్కావెంజర్ల నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఉన్నత పాఠశాలకు తెలుగు, హిందీ, పిడి పోస్టులు మంజూరు చేస్తూ ప్రమోషన్లు కల్పించాలని, సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయ పోస్టులు ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నమల్ల రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కే తిరుపతి, మండల శాఖ అధ్యక్షులు పి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు







నవతెలంగాణ-కోహెడ

ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా మండలంలోని బస్వాపూర్ గ్రామంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదని, 1969లో తొలిదశ పోరాటంలో కీలకపాత్ర పోషించారన్నారు. బాపూజీ తెలంగాణ ఉక్కు మనిషి అని ఆయన త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడబోయిన సత్తయ్య, మాజీ ఎంపీటీసీ కొక్కుల రమేష్, నాయకులు కొక్కుల మహేందర్, మాజీ సర్పంచ్ తాటిపాముల శ్రీనివాస్, శ్యామల, గిరిధర్, అంబాటి శ్రీనివాస్, ఈగ శ్రీనివాస్, కొక్కుల భానుచందర్, బూర శ్రీశైలం, వేళ్ళ ఎల్లయ్య, బూర రాయలింగం, వేముల శ్రీపాల్, వేముల చందు, వేముల శ్రీనివాస్, గాదాసు భాస్కర్, బూర శ్రీనివాస్, బూర రమేష్, తాటిపాముల తిరుపతి, గుండ రవి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11 వ జయంతి సందర్భంగా సిద్దిపేట పట్టణ పద్మశాలి సమాజం, జిల్లా అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలొ డాక్టర్ సతీష్, కామిని రాజేశం, చేర్యాల మల్లికార్జున్, ముదిగొండ శ్రీనివాస్, పెద్ద అశోక్, గుండు రవితేజ, చిట్టి మల్ల భాస్కర్, కొండబత్తిని రాజ్కోటి, యువజన సంఘం గౌరవాధ్యక్షుడు గణేష్, యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక

తొలి, మలితరం తెలంగాణ ఉద్యమ కారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ చూపిన మార్గాలు నేటి యువతకు ఆదర్శమని పద్మశాలి సమాజం అధ్యక్షుడు గాజుల తిరుపతి అన్నారు. గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 18 వ వార్డులో గల పద్మశాలి భవన్‌లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పద్మశాలి సమాజం,యువజన సంఘం సభ్యులు ఉన్నారు.

ప్రభుత్వ బడిలో చదువు సాధించిన కొలువు

- ఏఈఈ పలితాల్లో సత్తా చాటిన రేణుక
- ఓపెన్ కేటగిరీలో 4వ ర్యాంక్



నవతెలంగాణ-నంగునూరు

టీఎస్పీఎస్సీ విడుదల చేసిన ఏఈఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) ఫలితాల్లో నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన బట్ట రేణుక సత్తా చాటింది. ఓపెన్ కేటగిరీలో ఏకంగా 4వ ర్యాంక్ సాధించింది. మూడేళ్లప్పుడే తండ్రి ఐలయ్యను కోల్పోయి, తల్లి రాజవ్వ బీడీలు చుట్టే కడు పేదరిక కుటుంబం నుంచి కష్టాలు పడుతూ రేణుక ఉన్నత చదువులు పూర్తి చేసింది. పెళ్ళి అయి భర్త, కుమారున్ని చూసుకుంటూనే టీఎస్పీఎస్సీ ఏఈఈ (ఇరిగేషన్) డిపార్ట్మెంట్ మెకానికల్ ఇంజినీరింగ్ పరీక్షకు సన్నద్ధమై ఫలితాన్ని సాధించింది. మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివింది. త్రిపుల్ ఐటీ బాసరలో ఇంజనీరింగ్ పూర్తి చేసుకుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంటెక్, ఐఐటీ చదివింది. హైదరాబాద్‌లో పీహెచ్‌డీ చదువుతుంది. కేజీటూ పీహెచ్‌డీ వరకు గవర్నమెంట్ విద్యాసంస్థల్లోనే చదివిన చదువుల తల్లి ఈ రేణుక. అదే విధంగా ఇదే గ్రామం నుంచి బట్ట సృశాంత్ ఏఈఈ పలితాల్లో 18వ ర్యాంక్ సాధించాడు. మొదటి నుంచి ప్రభుత్వ బడిలో చదువుతూ ప్రభుత్వ కొలువు సాధించిన రేణుక పట్టుదలకు నిదర్శమని మంత్రి హరీశ్ రావు అభినందించారు. మెట్టు మెట్టు ఎక్కుతూ పేద కుటుంబమైన ఏదో సాధించాలనే తపన ఇంతటి స్థాయికి ఎదిగిందన్న మంత్రి తెలిపారు. రేణుక నేటి తరానికి స్ఫూర్తి, సిద్దిపేట బిడ్డ రేణుక ప్రభుత్వ ఉద్యోగం సాధించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.

సడక్ బందును విజయవంతం చేయాలి

- జేఏసీ కో చైర్మెన్ పూర్మ ఆగంరెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

చేర్యాలను రెవెన్యూ డివిజన్ సాధనకై ఈనెల 29న జరిగే సడక్ బందును విజయవంతం చేయాలని జేఏసీ కో చైర్మన్ పూర్మ ఆగం రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కొమురవెల్లి మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ధూలిమిట్ట మండలాలను కలిపి చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను, ఆకాంక్షను నెరవేర్చకపోవడంతో ఈ నెల 29న సడక్ బంద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని కొమురవెల్లి మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై మర్రి ముచ్చాల గ్రామ హైవే సెంటర్ వద్ద మధ్యాహ్నం12 గంటల నుండి 2గంటల వరకు జరిగే కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాం సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, జేఏసీ నియోజకవర్గ నాయకులు అందె అశోక్, జేఏసీ మండల కన్వీనర్ పబ్బోజు రాములు చారి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, కుడిక్యాల బాల్ మోహన్, సనాది భాస్కర్, లింగంపల్లి కనకరాజు, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బూరుగు సత్తయ్య గౌడ్, మ్యాకల కృపాకర్, గాంధారి శ్రావణ చారి, మల్యాని కనకయ్య, దొడ్లే విష్ణు మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన గుర్రాల గొంది అమ్మాయి



నవతెలంగాణ-సిద్దిపేట రూరల్

రాష్ట్రస్థాయి యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జరిగే పోటీలకు మండల పరిధిలోని గుర్రాల గొంది గ్రామానికి చెందిన బెజుగాం స్రిగ్నిత ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిందని, రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు, పాఠశాలకు పేరు తీసుకొస్తుందని అన్నారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి పోటీలలో 14 సంవత్సరాల లోపు బాలికలు ఖోఖో ప్రథమ బహుమతి, వాలీబాల్ ప్రథమ బహుమతులు కైవసం చేసుకున్నారని తెలిపారు. 17 సంవత్సరాల లోపు బాలురు ఖోఖో ద్వితీయ బహుమతి, బాలికలు ఖోఖో ద్వితీయ బహుమతులు గెలుపొందారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు శోభారాణి, రాజనర్సు, వీర భాస్కర్, శివకుమార్, వరుకోలు లక్ష్మయ్య, గఫూర్ , శ్రీనివాస్ రెడ్డి, రాధిక, విజయభాస్కర్ లు అభినందించారు.

కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు



నవతెలంగాణ-సిద్దిపేట

మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు అన్నారు. గురువారం పట్టణ 2, 31 వ వార్డులో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, వార్డు కౌన్సిలర్ నాయిని చంద్రంతో కలిసి ఉచిత కుట్టు మిషన్ శిక్షణా శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి హరీశ్ రావు కృషి, సీ ఆర్ యూ డీ సంస్థ వారి సహకారంతో సిద్దిపేట పట్టణంలోని 18-40 సంవత్సరాల వయస్సు గల మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని చేపట్టి, మంత్రి చేతుల మీదుగా ఉచితంగా కుట్టు మిషన్‌లను కూడా అందించడం జరుగుతుందన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని చెప్పారు. మహిళలు ఒక నెల రోజులు కష్టపడి శ్రద్ధతో నేర్చుకుంటే, ఇంటివద్ద నుంచే ఉపాధి పొందినవారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ రాజు, మాజీ కౌన్సిలర్ నర్సింలు, మెప్మా అధికారులు సాయికృష్ణ, రమ్య జ్యోతి, సీ ఆర్ యూ డీ సంస్థ ప్రతినిధి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గల్లీకా గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్న దానం



నవతెలంగాణ-నంగునూరు:గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నంగునూరు బస్టాండ్ దగ్గర 'గల్లీకా గణేష్' యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద గురువారం అన్న ప్రసాద వితరణ చేశారు. అంతకు ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.

చెప్పాల చౌరస్తాలో రోడ్డు ప్రమాదం



నవతెలంగాణ-మిరుదొడ్డి

సిద్దిపేట జిల్లా మిరిదొడ్డి మండలం చెప్పాలా రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామానికీ రామకిష్టయ్య (50) బైక్‌పై మిరుదొడ్డి నుంచి అల్వాల వైపుగా వెళ్తున్న క్రమంలో ఆల్వాల నుంచి బోలెర వాహనం వచ్చి బైక్‌ని ఢీకొట్టింది. రామకిష్టయ్య కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయాన్ని వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కి సమాచారం ఇవ్వగా దౌల్తాబాద్ అంబులెన్స్ సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ భాను పైలట్ నర్సింలు అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 22 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

సిద్దిపేటలో యువతి మిస్సింగ్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

రోజూ లాగే కాలేజ్‌కు వెళ్లిన యువతి కనబడకుండా పోయిన ఘటన త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. త్రీ టౌన్ సీఐ భానుప్రకాష్ తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట పట్టణం శాంతినగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ మండల భాస్కర్ కూతురు వెన్నెల శృతి (20) పోన్నాల శివారులోని మహిళా డిగ్రీ కాలేజ్ లో సెకండ్ ఇయర్ చదువుతోంది. కాగా బుధవారం ఉదయం కూడా రోజు లాగే శృతిని కాలేజ్ వద్ద దింపి భాస్కర్ వెళ్లిపోయాడు. సాయంత్రం అవుతున్నా శృతి ఇంటికి రాకపోవడంతో కాలేజ్‌కు వెళ్లి అడగగా, ఆమె కాలేజ్ కు రాలేదని వాళ్లు చెప్పడంతో తన కూతురు ఆచూకీ కోసం చుట్టుప్రక్కల, బంధువుల ఇండ్లలో వెతికి గురువారం త్రీ టౌన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆమె ముఖం కలగా వుండి నలుపు రంగు ఉంటుందని, ఎత్తు 5.3 ఫీట్లు ఉండి, ఆక్ బ్లూ కలర్ టాప్, పింక్ కలర్ ప్యాంట ధరించినట్లు తెలిపారు. కాగా తన కూతురు గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా లోని ఇన్ స్టాగ్రామ్‌లో సంజూ రెడ్డి అనే వ్యక్తితో చాట్ చేస్తుందని, అతనిపై అనుమానం ఉన్నదని పిర్యాదులో పేర్కోన్నట్లు తెలిపారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

- ఉమ్మడి జిల్లా ఎంజేపీ క్రీడలను ప్రారంభించిన ఆర్‌సిఓ ప్రభాకర్



నవతెలంగాణ-దౌల్తాబాద్

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఉమ్మడి జిల్లా ఎంజేపీ క్రీడలను ప్రారంభించిన ఆర్‌సిఓ ప్రభాకర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల13 పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న అండర్ 17 క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన ఉమ్మడి మెదక్ జిల్లాలోని 450 విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఇక్కడ విజయం సాధించిన వార రాష్ట్రస్థాయిలో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శోభారాణి, శిరీష, పిడి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మహాత్మ జ్యోతి బాపూలే బాలికల గురుకులంలో గురువారం జిల్లా స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ హాజరై క్రీడా ప్రాంగణంలో జ్యోతిని వెలిగించారు. ఈ క్రీడా పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి, జిల్లాలకు చెందిన 16 గురుకుల పాఠశాలలా విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. ప్రారంభోత్సవ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబ విలువలు, ఆరోగ్యం, మహిళ సాధికారత, పరిశుభ్రత, ఆర్థికస్వాలంభన, గురించి మరియు శ్రద్ధగా చదువుకోవాలని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ, వర్గల్ మండల ఎంఈఓ సునీత, ఆర్‌సిఓ ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేణు కుటుంబానికి అండగా ఉంటాం

- టీయూడబ్ల్యూజే నేత విరాహత్‌అలీ



నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి మనిషికి సమస్యలు అనేవి సహజమేనని, అయితే మనోధైర్యంతో వాటిని పరిష్కరించుకోవాలి తప్పా ఆత్మహత్యలు మార్గం కాదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విరాహత్ అలీ అన్నారు. ఇటీవల గజ్వేల్ పట్టణంలో అప్పుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న వేణు మాధవ్ కుటుంబాన్ని గురువారం ఆయన పరామర్శించి, గజ్వేల్ ప్రెస్ క్లబ్ నియోజకవర్గ జర్నలిస్టులందరి సహకారంతో లక్షా 9వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వేణు మాధవ్ భార్యకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ జర్నలిస్టు, తమ యూనియన్ క్రియాశీలక సభ్యుడు వేణు మాధవ్ అకాల మృతిని జీర్ణించుకోలేక పోతున్నట్లు తెలిపారు. వేణు కుటుంబానికి తమ సంఘం అండగా నిలబడి, అన్ని విధాలా చేయుతనిస్తుందని విరాహత్ భరోసా ఇచ్చారు. బ్రతుకుతెరువు విషయంలో కుటుంబ సభ్యులను కూడా ఆలోచించి ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కే. రంగాచారీ, జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, జిల్లా కార్యదర్శి క్రిష్ణ, గజ్వేల్ జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎన్నెల్లి సురేందర్, కే.మధుసుధన్ రెడ్డి, సొసైటీ సభ్యులు జమీల్, కిరణ్, లక్ష్మీనారాయణ, సతీష్, నాగవెంకట్ రెడ్డి, శ్రీనివాస్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషిస్తే శిక్షార్హులు



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయం సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ వారిపైన అట్రాసిటీ కేసులపై పోలిస్, న్యాయ, దళిత సంఘాల నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లోనే, ఎస్సీ, ఎస్టీలను కులం పేరుతో దూషిస్తూ అవమానిస్తే, ఎస్సీ, ఎస్టీ(ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్) యాక్ట్ ప్రకారం శిక్షార్హులవుతారన్నారు. పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ లను ఎవరైనా అవమానపరిచితే వెంటనే దగ్గరలో ఉన్న పోలిస్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు బన్సీలాల్, బెన్ షాలం, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి కవిత, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఏసీపిలు సురేందర్ రెడ్డి, రమేష్, సతీష్, వివిధ దళిత సంఘాల నాయకులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులకు అనుగుణంగా నిర్మాణం పూర్తి

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న పత్తి రైతులకు అనుగుణంగా పత్తి యార్డుమార్కెట్ పనులు పూర్తి చేశామని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్‌లోని ఔటర్ రింగ్ రోడ్డు పక్కన నూతనంగా నిర్మిస్తున్న పత్తి మార్కెట్ పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే మంత్రి హరీష్ రావు చేతులమీదుగా కాటన్ మార్కెట్ ప్రారంభించడానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ రైతుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని రైతులకు అవసరలకు అనుగుణంగా పనిచేస్తున్నారన్నారు. ప్రపంచంలోకెల్లా అత్యంత నాణ్యమైన పత్తిని ఉత్పత్తి చేసే ప్రాంతాల్లో తెలంగాణ కూడా ఒకటన్నారు. పత్తి పంట ఎక్కువ పండే ప్రాంతాల్లో జిన్నింగ్ మిల్లుల ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతున్నదన్నారు. రైతులు లాభసాటి పంటలనే పండించే విధంగా తెలంగాణ రాష్ట్రంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వారి వెంట మార్కెట్ సెక్రెటరీ జాన్వెస్లీ, రమేష్ గౌడ్, రాజు తదితరులు ఉన్నారు.

ఆరోగ్యశ్రీ ఈకేవైసీ నమోదు ఉచిత శిబిరం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని 20వ వార్డులో బీఆర్ఎస్ వార్డు ప్రెసిడెంట్ మహమ్మద్ చాంద్ సహకారంతో ఆరోగ్యశ్రీ కార్డు దారులకు ఈకేవైసీ ఉచిత నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి అవసరమయ్యే ఆరోగ్యశ్రీ కార్డు నమోదు ఉచిత శిబిరాన్ని తమ వార్డులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆన్లైన్ సెంటర్ల వద్ద క్యూ కట్టేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారనే ఉద్దేశంతో తమ వార్డులోనే ఉచిత నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ ఉచిత నమోదు శిబిరం ఆదివారం వరకు కొనసాగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈకేవైసీ నమోదు చేసుకోవాలని కో రారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉచిత నమోదు శిబిరం ఏర్పాటు చేయడం పట్ల వార్డు ప్రజలు చాంద్ కు ధన్యవాదాలు తెలిపారు.

మైనర్లకు వాహనాలు అప్పగిస్తే చర్యలు తప్పవు

- ఎస్సై చంద్రమోహన్



నవతెలంగాణ-జగదేవపూర్

మైనర్లు రోడ్లపై వాహనాలు నడుపుతూ ఇతరులకు అనేక ఇబ్బందులను కలిగించడం జరుగుతుందని మైనర్లు వాహనాలు నడిపితే వారిపైన, వారికి వాహనాలు ఇస్తున్న తల్లిదండ్రులపైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలో అక్కడక్కడ కొన్ని రోడ్డు ప్రమాదాలు చిన్నవాళ్ళకు వాళ్ల తల్లిదండ్రులు గాని బంధువులు కానీ వాహనాలు ఇచ్చి నడిపించడం వలన ప్రమాదాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చింది అన్నారు ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాలు నడిపిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారికి వాహనాలు ఇచ్చిన వారి పైన కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

కేసీఆర్ నిర్ణయాలు దేశానికి ఆదర్శం

- డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్ ఏ నిర్ణయాలు తీసుకున్నా దేశంలో ఉన్న ముఖ్యమంత్రులు, మంత్రులు అవే నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళ్తున్నారని మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి ఏ చిన్న నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళితే ఆ నిర్ణయాలు పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి వివిధ దేశాల్లో గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. ఒక మహిళా బిల్లు ఆలోచన ఏ ముఖ్యమంత్రికి ఆలోచన రాలేదని కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ ఆలోచన రావడం పార్లమెంటు స్థాయికి వెళ్లి అక్కడ ఆమోదం పొందిందన్నారు. ఇది కేసీఆర్ ఘనత అని అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పూర్తిస్థాయి ఓట్లు వేసేందుకు అనేక సామాజిక వర్గాలు ముందుకు వస్తున్నాయన్నారు.

పండంటి బిడ్డ కోసం పౌష్టికాహారం తీసుకోవాలి

- అనాజీపూర్ సర్పంచ్ శోభా రాణి



నవతెలంగాణ-రాయపోల్

మాతృమూర్తులు పండంటి బిడ్డకు జన్మనివ్వాలంటే తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని అనాజీపూర్ సర్పంచ్ ఎనుముల శోభారాణి అన్నారు. గురువారం రాయపోల్ మండల పరిధిలోని అనాజీపూర్ గ్రామం అంగన్వాడి కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ, బాలింత మహిళలు అందరూ తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని పుట్టబోయే బిడ్డకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా జన్మించాలంటే తల్లి తప్పనిసరిగా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అలాగే గర్భిణీలు ఎల్లప్పుడూ వైద్యుల సూచనల మేరకు ఆరోగ్య ఆహార నియమాలను పాటించాలని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో గర్భిణులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు రోజు పౌష్టికాహారం తీసుకోవాలని, పౌష్టికాహారం వలన కలిగే ఉపయోగాలపై గర్భిణీ,బాలింత స్త్రీలందరికీ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గర్భిణీలు అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటూ పండంట బిడ్డకు జన్మనివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీమన్, అంగన్వాడి టీచర్లు సరస్వతి, మంజుల, గర్భిణీ, బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కోట మైసమ్మ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్ర పార్క్ చౌరస్తా నుంచి కోట మైసమ్మ వారి వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు వేదిక వద్ద ఉన్న ప్రస్తుత బొడ్రాయి చుట్టూ అవసరమగు విస్తీర్ణం చేపట్టాలని సూచించారు. గజ్వేల్ పట్టణ అతి పురాతనమైన కోట మైసమ్మ దేవాలయం చుట్టూ విస్తరణ పనులు చేపట్టాలని అలాగే కోట గోడల మాదిరిగా నిర్మాణం చేపట్టి అది సుందరంగా నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీధర్ రావు పురోహితులు దేశపతి రాజశేఖర్ శర్మ, నందబాల శర్మ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కియోద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, స్టేట్ హజ్ కమిటీ మెంబెర్ జాఫర్ ఖాన్, స్థానిక కౌన్సిలర్స్ మామిడి విద్యారాణి శ్రీధర్, బొగ్గుల చందు, గోపాల్ రెడ్డి, అల్వాల బాలేష్, గంగిశెట్టి చందన రవీందర్, కో ఆప్షన్ గంగిశెట్టి రాజు, గ్రామ పెద్దలు అయిల సత్యనారాయణ, కళ్యాణ్ కర్ నర్సింగ్ రావు, కొన్నే రాజిరెడ్డి, ఖాన్, రోడ్డు భవనాల శాఖ అధికారులు బాల ప్రసాద్, ధన్ రాజ్, సిబ్బంది, సంబంధిత కాంట్రాక్టు ఏజెన్సీ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సులు అందజేత



నవతెలంగాణ-దౌల్తాబాద్

దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు ఆధ్వర్యంలో సూరంపల్లి, కోనాపూర్ గ్రామాలకు చెందిన యువకులకు సిద్దిపేటలో ఉచితంగా డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్సులను మండల సూరంపల్లి ఉప సర్పంచ్ బొల్లం స్వామి, కోనాపూర్ బీజేపీ గ్రామ అధ్యక్షులు తిప్పగొని రమేష్ గౌడ్‌లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే సొంత ఖర్చులతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పొందడం సంతోషకరమన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా రోడ్డెక్కుతున్న వారికి రహదారి భద్రతా గురించి అవగాహన తప్పనిసరి అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటిచ్చినట్లయితే ప్రమాదాలు జరగకుండా మనల్ని మనము రక్షించుకోవచ్చన్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపి ప్రమాదానికి గురైతే ఇన్సూరెన్స్ వర్తించే అవకాశం సైతం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కన్వీనర్ బండి రాజు, సూరంపల్లి బూత్ అధ్యక్షుడు కంబాసరి మల్లేష్, పంచమి వెంకటేష్,మైలుగారి వేణు,మిద్దె అశోక్ తదితరులున్నారు.

దుబ్బాక ఎమ్మెల్యేకు ఏఎంసి చైర్ పర్సన్ బహిరంగ సవాల్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఉప ఎన్నికల్లో దుబ్బాక ప్రజలకు ఇచ్చిన హామీలు ఎటూ పోయాయని ఎమ్మెల్యే రఘునందన్ రావును దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చింతల జ్యోతి కృష్ణ ప్రశ్నించారు. ఈ మేరకు దుబ్బాకలో వారు మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంత్రి హరీష్ రావు సహకారంతో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చొరవతో దుబ్బాకలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్ రావ్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. కేంద్రం నుంచి దుబ్బాకకు నిధులు తెస్తానని చెప్పి నయా పైసా తీసుకొచ్చిన దాఖలాలు లేవన్నారు. దుబ్బాక అభివృద్ధిలో వారు తెచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ హయాంలోనే దుబ్బాక కు నిధులు వచ్చాయని ఈ విషయంలో బహిరంగ చర్చకు ఎమ్మెల్యే సిద్ధమా అని సవాల్ విసిరారు.

అంబేద్కర్ యువజన సంఘం ఎన్నికలు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం నందారం గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో అంబేద్కర్ యువజన సంఘ కమిటీ గౌరవ అధ్యక్షులుగా లింగాల ఎల్లయ్య, అధ్యక్షులుగా లింగాల సుధాకర్, ఉపాధ్యక్షులుగా పెరుక బాబు, ప్రధాన కార్యదర్శిగా లింగాల ప్రవీణ్, కోశాధికారిగా పెరుక సామేలు, సహాయ కార్యదర్శిగా లింగాల బాబు, ప్రచార కార్యదర్శిగా లింగాల కళ్యాణ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష పదవి అప్పగించినందుకు తన కర్తవ్యాన్ని నెరవేరుస్తానని, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అంబేద్కర్ యువజన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు లింగాల లక్ష్మయ్య,లింగాల కనుకయ్య, పెరుక జకరయ్య, లింగాల మల్లయ్య, లింగాల దేవయ్య, లింగాల రాజమల్లు, పెరుక ఎల్లయ్య, లింగాల సురేందర్, లింగాల నవీన్‌లతో పాటు పాల్గొన్నారు.

నేడు కొండపోచమ్మ రైతు ఉత్పత్తిదారుల సమావేశం



నవతెలంగాణ-మర్కుక్

కొండపోచమ్మ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ రెండవ వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం మర్కుక్ రైతు వేదికలో నిర్వహించనున్నట్లు అధ్యక్షులు కాసులు కొండల్ రెడ్డి తెలిపారు. తమ కంపెనీలో సభ్యత్వం పొందిన సభ్యులందరూ వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గత సంవత్సరంలో జరిగిన కార్యక్రమాలపై వివరణ, 2022- 2023 సంవత్సరం యొక్క ఆర్థిక లావాదేవీల వివరణ, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు. సభ్యులకు వారి వాటాలకు సంబంధించిన షేర్ బాండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి మల్లేశం



నవ తెలంగాణ-మిరు దొడ్డి

మండల పరిధిలోని చెప్యాల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి మల్లేశం బెంద్రం తిర్మల్ రెడ్డి, బెంద్రం జన్నా రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి రైతుల పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో మొగి పురుగు గుర్తించడం రైతులకు సూచించారు.

గుండారంలో గౌడ్‌లకు తాటి మొక్కల పంపిణీ



నవతెలంగాణ-బెజ్జంకి

మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ సహకారంతో అందజేసిన తాటి మొక్కలను మండల పరిధిలోని గుండారం గ్రామ గౌడులకు సర్పంచ్ శెట్టి లావణ్య గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని గౌడ కులస్తులు సహకారమందించిన వినోద్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో పోషణ అభియాన్



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలోని హైస్కూల్లో పోషణ మాసం సందర్భంగా. 'రక్తహీనత' అనే అంశంపై ప్రభుత్వ హై స్కూల్ కిశోరబాలికలకు వ్యాసరచన పోటీలు గురువారం నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన పిల్లలకు, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, సీడీపీఓ జయమ్మ, అందించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ జయమ్మ, సూపర్‌వైజర్లు సుజాత, కవిత, నాగరాణి, కవిత, అంగన్వాడి టీచర్లు, లక్ష్మి, రాజేశ్వరి, రేణుక, రాజేశ్వరి, పాల్గొన్నారు.

తానా సభలకు మండల వాసి



నవతెలంగాణ-బెజ్జంకి

అమెరికాలో జరిగే తానా సభలకు మండల పరిధిలోని గుగ్గీల్ల గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ నారోజు కవితకు గురువారం ఆహ్వానమందింది. తానా సభల్లో ఈ నెల 24న ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నారీ సాహిత్య భేరీ శతాధిక కవయిత్రుల సమ్మేళనంలో నారోజు కవిత పాల్గొననున్నారు. అంతర్జాతీయ స్థాయిలో సుమారు 14 గంటల పాటు నిర్విరామంగా జరిగే సాహిత్య సమ్మేళనానికి ప్రపంచ వ్యాప్తంగా 15 దేశాల కవులు, రచయితలు పాల్గొననున్నారు.

రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఆకునూరు విద్యార్థినీల ఎంపిక



నవతెలంగాణ-చేర్యాల

హైదరాబాద్‌లో ఈ నెల 22 నుంచి 24 వరకు జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటలకు చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని ఉన్నత పాఠశాల 9 వ తరగతికి చెందిన విద్యార్థినీలు వల్లాల శిరీష, జనగాం అమూల్య ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.అయిలయ్య తెలిపారు. ఈ సందర్భంగా గురువారం విద్యార్థినీలను అభినందించారు. చదువుతోపాటు క్రీడలలో విద్యార్థులు రాణించాలని అయిలయ్య కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయురాలు ఎం.కవిత, ఎస్ఎంసీ చైర్మన్ కోటి దాసు పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకొని రోగనిరోధక శక్తిని పెంచుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా వచ్చే పౌష్టికాహారాన్ని చిన్నపిల్లలు, బాలింతలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని 32వ వార్డ్ కౌన్సిలర్ బందారం శ్రీలత రాజు అన్నారు. పౌష్టికాహార మహోత్సవాలను 32వ వార్డులోనే అంగన్వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంచి ఆహారాన్ని ఉచితంగా అందిస్తున్నారన్నారు. మంత్రి హరీశ్ రావు ప్రజల ఆరోగ్యం బాగుండాలనే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జయ, శ్రీ స్వరూప, ఏఎన్ఎం రేణుక, ఆశా వర్కర్ అరుణ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌ల అందజేత



నవతెలంగాణ-నంగునూరు

మంత్రి హరీష్ రావు చొరవతో నంగునూరు మండలం దర్గపల్లికి చెందిన 25 మందికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు గురువారం అందించారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో యువతీ, యువకులకు డ్రైవింగ్ లైసెన్సు లెర్నింగ్ ఇప్పించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో అందరికి భోజనం పెట్టి ఇంటికి పంపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నంగునూరు మండల అధ్యక్షుడు గోవిందారం రవి, బీఆర్ఎస్వై సోషల్ మీడియా కన్వీనర్ గోవిందారం బాలకృష్ణ, సర్పంచ్ సీత బాలయ్య, కోల్ల శ్రీకాంత్ రెడ్డి, అనురాజుల శ్రీను, బుద్ధి శ్రీనివాస్, బీఆర్ఎస్వై అధ్యక్షులు జె. రాజు, ఉపాధ్యక్షులు జీల శ్రీనివాస్, టీ. నరేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, పోచయ్య ఆనంద్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో మేరీ మట్టి మేరీ దేశ్

నవతెలంగాణ-మర్కుక్

దేశం కోసం ప్రాణాలర్పించిన అమరుల కోసం నిర్మించే అమృత వాటిక కోసం ఇంటింటికి వెళ్లి ఒక కలశంలో మట్టి, బియ్యం సేకరించడం జరిగిందని బీజేపీ మండలాధ్యక్షులు తొడుపునూరి రమేష్ అన్నారు. ప్రధాన మంత్రి మోడి ఇచ్చిన పిలుపు మేరకు కార్యక్రమంలో భాగంగా మర్కుక్ ఇంటింటికి వెళ్లి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామ నాయకులు ఏగొండ అంకం నర్సింలు పరుశరాములు, గ్రామ యువకులు, పోకల కిరణ్ ముదిరాజ్, ములుగు ప్రశాంత్ ముదిరాజ్ తదితరులున్నారు.